ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 24, అక్టోబర్ 2025 16 పేజీలు

# దుర్భాస్కరుడు..!

- నేను ఎవ్వరో తెలీదా .. భాస్కర్‌నీ ..!
- ముందు నేను ఎవరో తెలుసుకో .. లేదంటే ట్రాన్స్ఫర్ చేయిస్తా
- భద్రాద్రి దేవస్థానంలో రగడ
- ఎస్పీఎఫ్ పోలీస్‌పై లడ్డూ మాజీ కాంట్రాక్టర్ బెదిరింపు

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో గురువారం రగడ చోటుచేసుకుంది. భాస్కర్ అనే మాజీ లడ్డూ ప్రసాద తయారీ కాంట్రాక్టర్ దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్పీఎఫ్ పోలీసు సిబ్బందిపై విరుచుకుపడ్డాడు. వివరాలలోకి వెళితే. గురువారం భాస్కర్ సుమారు 10 మందిని దర్శనార్థం తీసుకుని వచ్చి దర్శనానంతరం ఫ్రీ క్యూలైన్ వైపు అడ్డుగా నిల బడడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఒక ఎస్పీఎఫ్ కాని స్టేబుల్ భక్తులకు అసౌకర్యంగా 2వ పేజీలో...



## గాడితప్పుతున్న.. విద్యావ్యవస్థ


- ఉన్నతాధికారుల పరిరక్షణ కరువు
- సమావేశాలు.. సమీక్షలకే పరిమితం
- ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం
- రియల్ ఎస్టేట్ ..వడ్డీ వ్యాపారం..
- సొంత పనుల్లో టీచర్లు బిజీ బిజీ
- ఖమ్మం జిల్లాలో పడిపోతున్న విద్యా ప్రమాణాలు

**విద్యార్థులపై పెరుగుతున్న లైంగిక వేధింపులు**

**ఖమ్మం, ప్రభాతవార్త :** రాష్ట్రానికి తలమానికంగా ఎదుగుతూ వస్తున్న ఖమ్మం ఎడ్యుకేషన్ హబ్ కాలక్రమైన గాడి తప్పుతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పంతులు తన వక్రబుద్ధిని చూపిస్తూ చిన్నారులపై లైంగిక వేధింపులు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత కొంతకాలంగా తరచూ ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు వెలుగులోకి వస్తూ ఉండటం ఉపాధ్యాయులపై కేసులు నమోదు అవ్వడం, పోలీస్ స్టేషన్ వరకు వెళ్లాక సంబంధిత ఉపాధ్యాయుల తీరు వెలుగులోకి రావడం పరిపాటిగా మారింది.

**వెలుగులోకి వచ్చిన కొన్ని ఘటనలు :**
విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యాబుద్ధులను అందించాల్సిన ప్రభుత్వ పంతులు వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తూ ఓవైపు విద్యార్థులను లైంగికంగా వేధించడం, మరోవైపు ఇతరులపై దాడులు దౌర్జన్యాలకు దిగడం, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనడం, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తరచు గొడవలకు దిగడం, వడ్డీ వ్యాపారాలు చేస్తూ నిబంధనలను అతిక్రమించడం, గొడవలు వివాదాలలో తల దురుస్తూ కొందరు నాయకులుగా చలామణి అవుతూ 2వ పేజీలో...







## నేడు కీలక విచారణ

- ఇన్ని లక్షలు తినేస్తుంటే ఆడిటర్లు ఏం చేసినట్లు
- అడ్డగోలు దోపిడీకి అధికారులే అండగా నిలబడ్డారా
- కమిటీ తీర్మానాలు లేకుండా డబ్బెలా డ్రా చేశారు
- ఇంతకీ ఆ కాంట్రాక్టర్ ఎవరు
- జమాఖర్చులు లేని ఇదేం వ్యవస్థ
- ఇంతకన్నా బందిపోట్లే నయం కాదా
- ఇంతకీ ఇందులో దొంగలెవరు
- యావత్ కమిటీది బాధ్యత కాదా
- ఓ చిరుద్యోగి వల్ల ఇరుక్కుపోయామంటూ బాధితుడి రోదన

**పేట సొసైటీ అవినీతిపై పాలకమండలికి సమన్లు**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**
ఇంతకన్నా బందిపోట్లే నయమనీ, ఎంతోకొంత వాళ్ళవద్దే కాస్త మానవత్వముంటుందనీ., అనిపించేంత స్థాయిలో సాగిన "అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ" అవినీతి అక్రమాల మీద నేడు అశ్వారావుపేటలో కీలక విచారణ జరుగుతుంది. ఏదేని అనివార్య కారణాల వల్ల వాయిదా పడితే చెప్పలేం కానీ., ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్న నేపథ్యంలో కూసాలు



2వ పేజీలో...

## ముగిసిన మద్యం దరఖాస్తుల ప్రక్రియ

**116 దుకాణాలకు 4435 దరఖాస్తులు**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**
ఖమ్మం జిల్లాలో దుకాణాలకు దరఖాస్తుల ప్రక్రియ గురువారం సాయంత్రం తో ముగిసింది. తొలుత ఈనెల 18వ తేదీ వరకు మాత్రమే గడువు విధించడంతో దరఖాస్తులకు స్పందన కరువైంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తుల గడువును పొడిగించింది. కగా ఖమ్మం





2వ పేజీలో...

## 15 రోజులలో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిబంధనల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించాలి
- రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం అక్టోబర్ 23, ప్రభాతవార్త :** పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్



2వ పేజీలో...

## గాడి తప్పుతున్న విద్యావ్యవస్థ

**(మొదటి పేజీ తరువాయి..)**

సెటిల్మెంట్లు చేస్తూ సర్కార్ పంతులు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇటీవల కాలంలో కొణిజర్ల, కూసుమంచి, తిరుమలాయపాలెం, తదితర మండలాలలో చోటు చేసుకున్న పరిణామాలు, కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులపై పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు, మరికొందరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసే వరకు పరిస్థితులు వెళుతున్నాయి అంటే విద్య వ్యవస్థ పనితీరుపై గాడి తప్పుతుంది అనడానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి.

**పాఠాలు చెప్పేది తక్కువ వేతనాలు ఎక్కువ :**

ప్రభుత్వం లక్షలాది రూపాయలు జీతాల రూపంలో ప్రతినెల ఉపాధ్యాయుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తుంది. తీసుకున్న వేతనాలకు కనీసం న్యాయం చేసే పరిస్థితి కూడా లేకుండా పోతుంది. నాణ్యమైన విద్యను అందించాల్సిన ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండా ఎగనామం పెడుతూ కొందరు ఎంఈఓ లను మరికొందరు హెచ్ఎం లను మేనేజ్ చేస్తూ నెలసరి జీతాలు జేబులో వేసుకుంటున్నారు అనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలకు వచ్చినా కూడా కాలక్షేపంగా సమయాన్ని వృధా చేస్తూ తూతూ మంత్రంగా పాఠాలు బోధించి సమయం కంటే ముందుగానే ఇంటి దారి పడుతున్నారు. పాఠశాలకు ఆలస్యంగా రావడం, తిరిగి పాఠశాల ముగిసే సమయాన్ని కంటే ముందే ఇంటి ముఖం పట్టడం పరిపాటిగా మారింది.

స్థానికంగా నివాసం ఉండకుండా దాదాపు 40, 50 కిలోమీటర్ల పైగా అప్ అండ్ డౌన్ చేస్తూ ఇటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా, అటు జిల్లా ప్రగతికి తూట్లు పొడుస్తూ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు.

**రాజకీయ నాయకుల తలదన్నే రీతిలో పైరవీలు:**

కొందరు ఉపాధ్యాయులు చేసే తప్పిదాలను అదే ఉపాధ్యాయుల్లో ఉండే కొందరు నాయకులు రాజకీయ నాయకుల కంటే తల దన్నిరీతిలో పైరవీలు సాగిస్తున్నారు. ఉపాధ్యాయులపై ఏదైనా ఆరోపణ వచ్చిందంటే చాలు క్షణాల్లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్కడ వాలిపోతుంటారు. డబ్బుకు దాసోహం ఆగుతూ నేరస్తులను రక్షి ంచే పనిలో నిమగ్నం అవుతూ ఉంటున్నారు అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారులపై ఒత్తిడి తెస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. పాఠశాలకు వెళ్లి పాఠాలు బోధించాల్సిన సంఘం నాయకులు ఆఫీసుల చుట్టూ,పోలీస్ స్టేషన్ ల చుట్టూ రాజకీయ నాయకుల సభలు, సమావేశాలకు హాజరవుతూ కాలక్షేపం చేస్తున్నారు కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలు. అటువంటి వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు శూన్యం అనే చెప్పుకోవాలి. వీరి ఆగడాలకు ఉన్నతాధికారులే హడలిపోవడం విశేషం.

**ఉన్నత స్థాయి అధికారులు సభలు.. సమీక్షలకే పరిమితమా?**

గాడి తప్పుతున్న విద్య వ్యవస్థను దాడిలో పెట్టాల్సిన ఉన్నత స్థాయి అధికారులు సభలు సమావేశాలు సమీక్షలకే పరిమితం అవుతున్నారు అనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తం అవుతున్నాయి. కలెక్టర్ కార్యాలయానికే పరిమితం అవుతూ క్షేత్రస్థాయిలో కనీసం పాఠశాలలను పరిశీలించిన సందర్భాల్లో నామ మాత్రమే. ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల పురోగతిని వాటి రూపురేఖలను మార్పు చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తీసుకోవలసిన చర్యలు శూన్యంగానే కనిపిస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు రూపురేఖలు మార్చు మోలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలు కనీసం ఆ ఛాయలోకి వెళ్లి చేతులు స్థాయిలో కనీస వసతులపై దృష్టి పెట్టలేని స్థితిలో ఉన్నతాధికారులు ఉన్నారు అంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రగతి నివేదికలు పేపర్ పైనే కనిపిస్తున్నాయి. పాఠశాలకు వెళ్లి చూస్తే కనీసం వసతులు లేమి దుస్థితి నెలకొని ఉన్నాయి. ఏ పాఠశాలకు వెళ్లిన సమస్యలు దర్శనమిస్తుంటాయి. బడికి రాని ఉపాధ్యాయులపై నిఘా ఉంచి తీసుకున్న చర్యలు కనిపించడం లేదు. ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు మిలాఖత్ అవుతున్నారు. మాట వినని ఉపాధ్యాయులపై కొందరు పై స్థాయి అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారు అనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్ కార్యాలయంలో ఉండే ఉన్నత స్థాయి అధికారులు రంగ ప్రవేశం చేసి బడికి రాని, పాఠాలు బోధించని, ఫలితాలు సాధించని పాఠశాలలపై చర్యలు తీసుకున్నప్పుడే ఈ వ్యవస్థ కొంతలో కొంతైనా మెరుగు పడుతుంది. పట్టుమని 10 ర్యాంకులు సాధించిన దాఖలాలు కనిపించటం లేదు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు పనిచేయాలని తరచూ ప్రసంగాలు చేయటమే తప్ప, ఉపాధ్యాయులు చేసే వికృత శాష్టాలపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వారిని క్రమశిక్షణలో పెట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో విద్య వ్యవస్థ ప్రగతి నివేదిక నానాటికి దిగజారి పోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.

**కఠిన చర్యలు తీసుకుంటేనే విద్య వ్యవస్థకు మనుగడ:**

ఉన్నత స్థాయి అధికారులు నిద్ర మత్తును వదిలి ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పని చెయ్యని మంత్రులపై కఠిన చర్యలు తీసుకో వాల్సిన అవశ్యకత ఏర్పడింది. విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడే ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగించి ఊచలు లెక్క పెట్టే విధంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. తప్పుడు మెడికల్ బిల్లులు పెట్టే ఉపాధ్యా యులను వాటిని ప్రోత్సహించే ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయ సంఘాల నాయకులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు తిరిగి ఉత్పన్నం కాకుండా పాఠశాలలో ఉన్న చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకొని కామందులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఎంతో ముఖ్యం. గాడితప్పుతున్న విద్య వ్యవస్థకు కారకులను ఇప్పటికైనా గుర్తించి తగిన చికిత్స చేయాలి. లేకుంటే జిల్లా ఖ్యాతి రాష్ట్రం ముంగిట ముద్దయిగా నిలబడాల్సి వస్తుంది తస్మాత్ జాగ్రత్త.

# నేడు కీలక విచారణ

**(మొదటి పేజీ తరువాయి..)**

కదిలిపోతున్నాయి. లక్షలు తిన్నారా కోట్లు కాజేశారా., ఇందుకు ఎవరు బాధ్యులు., వాళ్ళమీద ఎలాంటి చర్యలు తీసుకోవాలి.,అనే విషయాలను కాస్త పక్కన పెట్టి, జరిగిన నిలువుదోపిడీ పూర్వాపరాలను పరిశీలిస్తే సొసైటీల్లోని విచ్చలవిడితనం, బరితెగింపు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. "ఎంత తింటే మాత్రం మమ్మల్ని చేసేదేంటి.,దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకు దాటిపోవాలి.,అవసరమైతే ఆ సమయానికి ఏ పార్టీ అధికారంలో ఉంటే దాని పంచన చెంచాగిరి చేస్తే చాలు" అనే ధోరణి పేట సొసైటీని నిలువునా పెట్రోల్‌పోసి తగలెట్టేసింది. రైతు శ్రేయస్సుకోసం సహకార రంగంలో ఏర్పాటైన ఈ పవిత్ర వ్యవస్థ భ్రష్టు పట్టింది. ఎన్ని అక్రమాలు ఎంతెంత అవినీతి భాగోతం..ఖచ్చితంగా మూసేసే పరిస్థితులే అనివార్యమనిపిస్తున్నది.

**ఆడిటర్లు నిద్రపోయారా..గంగని నెత్తిన జల్లుకున్నారా ?**

ప్రస్తుత విచారణ 2020 నుంచి సాగుతున్న విషయం తెలిసిందే కదా. ఇప్పటిదాకా ఆ విచారణలో ఎంతో అవినీతి వెలుగు చూసినట్లు తెలుస్తున్నది. ధాన్య, మొక్కజొన్న సేకరణ, ఎరువులు, విత్తనాల విక్రయాలు, రుణవసూళ్ళు, గన్నీబ్యాగ్స్, లెక్కాపత్రం లేని అనేక అనవసర ఖర్చులు, ఇలా నిలబెట్టిమరీ దోచేసినట్లు వెల్లడవుతున్నది. ఈరోజున 51 ఎంక్వయిరీ వేసిన సందర్భంలో.,ప్రస్తుత విచారణాధికారి 2020, 2021, 2022, 2023 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన నిధుల దుర్వినియోగం తాలూకూ నిజాల్ని తవ్వితీసినట్లు సమాచారం. ఇక్కడే ఆలోచించాల్సింది కనపడుతున్నది. వాస్తవానికి ఏ ఏటికాయేడు ఆడిటింగ్ ఉంటుందనేది చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడు. మరి ఆ ఆడిటింగ్స్‌లో అప్పటి ఆడిటర్లకు ఈ అవినీతి, అక్రమాలు కనపడలేదా ?మరి వారు చేసిన ఆడిటింగ్ ఏమిటి, ఏదో మొక్కుబడిగా పనికానిచ్చుకుపోయారా, నిజంగా అదే జరిగితే వారిమీద చర్యలు తీసుకోవాలి కదా., లేక అన్నీ తెలిసినా గంగను నెత్తిన చల్లేసుకుని పుణ్యం కట్టుకున్నారా అనేది ఇప్పుడు తేలాల్సిందే. ప్రస్తుత విచారణాంశాలు ఆనాటి ఆడిటర్ల మెడకు చుట్టుకుపోతున్నాయి. వారిమీద అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఉద్యోగులు అవినీతికి పాల్పడితే.,ఎక్కడో ఓ చోట ఆడిటింగ్ వారు చెక్‌పెట్టి పగ్గాలుపట్టి ఉంటే మరీ ఇంత పేట్రేగిపోయే పరిస్థితి ఉండేది కాదు. వాళ్ళు అన్నింటికీ పచ్చజెండా ఊపేసినందువల్లనే ఈరోజ అశ్వారావుపేట సొసైటీకి ఈ గతి పట్టిందనే ఆరోపణలు తీవ్రస్థాయిలో రైతులనుంచే ఎదురవుతున్నాయి. ఈ కోణంలోనూ విచారణ సాగుతుందని అంటున్నారు. ఎందుకంటే అనవసర ఖర్చే లక్షల్లో ఉందనే విషయాలు లీకవుతున్న పరిస్థితుల్లో విధిగా ఆడిటర్లు దీన్ని ఆనాడు పట్టుకుని కట్టేసి ఉండాల్సింది. మరి లేదంటే 'ఆమ్యామ్యా'.

**జమాఖర్చులు లేని ఇదేం వ్యవస్థ**

చిన్న చిల్లర దుకాణంలో గానీ, పాన్‌డబ్బాలో గానీ, వాళ్ళు చేసే చిరు వ్యాపారంలోనే పుస్తకాలు పెట్టుకుని రాబడి పోబడి రాసుకుం టారు. అలాంటిది రూ.కోట్ల లావాదేవీ జరిగే అశ్వారావుపేట సహకార పరపరి సంఘంలో అనేక ఆర్థిక విషయాలకు సంబంధించి రికార్డు ఎంట్రీలే లేవనే వార్త దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. అసలు నమ్మబుద్ధికాదు. ఎవరికందింది వారు జేబుల్లో పెట్టుకుపోయారట. ఎరువులు, విత్తనాలు అమ్మిన సొమ్ములు, రుణ వసూళ్ళు.,మొక్కజొన్న రైతులకు మర్క్‌ఫెడ్ ద్వారా విడుదలైన రవాణా ఖర్చులు, గోనెబస్తాలు ఇలా ఒకటేమిటి అందినకాడికి దండుకున్నట్లు ప్రాథమికంగా వెల్లడవుతున్నది. ఇంతకీ ఇక్కడ చెప్పొచ్చేదేమంటే ఇన్ని లక్షల సొమ్ములు ఎవరి ఇంటికి వెళ్ళాయో.,ఇందుకు ఎవరు బాధ్యులో కూడా తెలుసుకోడానికి వీలులేని స్థాయిలో రికార్డుల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందంటున్నారు. సంతల్లో షాపులు పెట్టుకున్న వాళ్ళే వివరాలు రాసుకుంటారు కదా.,ఇంత పెద్ద వ్యవస్థలో అనేక లావాదేవీలు క్యాష్‌బుక్‌లో ఎంటర్ కాలేదనే లీకు వార్తలు కలవరపెడుతున్నాయి. ఇది రైతుల సమిష్టి ప్రయోజనాలకోసం ఏర్పడింది. ఎవరో ఒకరిద్దరి కుటుంబాలను కోటీశ్వరులని చేయడానికి కాదు. ధాన్య సేకరణ, మిల్లులకు సరఫరా విషయాలు మరీ ఆందోళనకర స్థాయిలో ఉన్నాయట. వాటి వివరాలు బయటికి రావాల్సి ఉంది.

**ఇంతకీ ఆ కాంట్రాక్టర్ ఎవరు**

మొక్కజొన్న సేకరణకు సంబంధించి రైతులకు మార్క్‌ఫెడ్ విడుదల చేసిన పెద్దమొత్తపు రవాణా తాలూకు నగదు (పదిలక్షలకు పైగా అంటున్నారు) క్యాష్‌బుక్‌లోకి రాలేదట. ఇందులో ఎంతవరకూ నిజముందో ఇప్పటికైతే ధృవపడలేదు కానీ.,ఇదే ఖచ్చితమైతే అసలా కాంట్రాక్టర్ ఎవరు, డబ్బు రికార్డుల్లోకి రాకుండా ఎటు దారి మళ్ళింది, ఎలా దారిమళ్ళింది, ఎవరి ఖాతాకు మళ్ళింది.,అనే నిగ్గు తేల్చాల్సి ఉంటుంది. అసలామాటకొస్తే సహకార సంఘంలో ఏ వ్యాపకం జరిగినా పాలకమండలి మీటింగ్, మినిట్స్, తీర్మానాలు, విధిగా జరగాలి. లేకుండానే ఇంత విచ్చలవిడిగా నిలువుదోపిడీ సాగుతుందా, సాగిఉంటే ఈ అవినీతికి ఆ పాలకమండలి కూడా వైయక్తిక బాధ్యత వహించాలి కదా. నిగ్గు తేలే సమయం ఆసన్నమైంది.

**ఆ ఉద్యోగి మోసం చేశాడు : ఓ కుటుంబం ఆక్రందన**

ఇదిలా ఉంటే ఓ చిరుద్యోగి నమ్మక ద్రోహమే మాకు చేటు తెచ్చిపెట్టిందనీ, నిజానికి ఈ ఎపిసోడ్‌తో ఎలాంటి సంబంధమూ లేదనీ ఓ కుటుంబం నొచ్చుకుంటున్నది. ఎరువులు విత్తనాల విక్రయ సొమ్ములు బ్యాంకులో జమచేయమని ఎప్పటికప్పుడు పంపి అతన్నినమ్మినందువల్ల ఈ అనర్థం ఎదురైందని బాధపడుతున్నారు.

## దుర్భాస్కరుడు..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంది... దర్శనం అయిపోయిందిగా బయటకు వెళ్ళండి అని చెప్పాడు. దీంతో కోపోద్రిక్తుడైన భాస్కర్ ... "నేను ఎవ్వరో తెలీదా ... భాస్కర్‌నీ... నీకు తెలియకపోతే మీ ఈవోను అడుగు, దేవస్థానంలో ఎవరిని అయినా అడుగు... అని హుకుం జారీ చేశాడు. ఈ విషయాన్ని సదరు కానిస్టేబుల్ తన హెడ్ కానిస్టేబుల్‌కు తెలపగా భాస్కర్ దగ్గరికి వెళ్ళి... ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్ళు కొత్త బ్యాచ్ వచ్చారు. ముందుగా మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి... అలా నోరు పారేసుకోవడం సబబు కాదని తెలపగా... దీనికి భాస్కర్ బదులిస్తూ... నేను ఏంటో తెలిసిన వారినే దింపుతా... మీ బ్యాచ్‌ను ట్రాన్స్ఫర్ చేయించి పాత బ్యాచ్‌నే దింపుతా" అని దురుసుగా సమాధానం చెప్పాడు. దీంతో ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్ళు ఈ విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఇది చూసినా పలువురు భక్తులు భద్రాద్రి రామయ్య దగ్గరికి వస్తే అందరూ భక్తిభావంతో ఉండాలి కానీ .. ఇలా అహంకారంతో ఉండకూడదని హితవు పలికారు.

## ముగిసిన మద్యం దరఖాస్తుల ప్రక్రియ

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాలో 116 దుకాణాలకు గాను చివరి రోజు వరకు 4435 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు. వీటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఖమ్మం జిల్లా నుండి 133 కోట్ల ఆదాయం లభించింది. బుధవారం నాటికి 4117 దరఖాస్తులు రాగా , చివరి రోజైన గురువారం ఒక్కరోజే 218 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 27వ తేదీన లక్కీ డ్రా పద్ధతిలో ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులకు విజేతలను ఎంపిక చేయనున్నారు.

## దరఖాస్తులను పరిష్కరించాలి

పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని, సిబ్బంది పనితీరు చాలా వరకు ఇంప్రూవ్ కావాల్సి ఉన్నదని, రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ఖమ్మం డివిజన్ పరిధిలో సాదా బైనామా మినహాయించి వచ్చిన దరఖాస్తులు 4 నెలలు గడిచిన తర్వాత కూడా ఖమ్మం డివిజన్, కల్లూరు డివిజన్ పరిధిలో ఇంకనూ పెండింగ్ ఉండటానికి గల కారణాలను కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. రెవెన్యూ సదస్సుల తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల తీవ్ర అలసత్వంగా వ్యవహరిస్తున్నారని, పని చేయడం ఇష్టం లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఎదురు చూసేలా చేయవద్దని కలెక్టర్ తెలిపారు. అటవీ రెవెన్యూ శాఖ వివాదాస్పద భూములకు సంబంధించిన దరఖాస్తులను ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సర్వే చేయించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు 100 శాతం నోటీస్ జనరేట్ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సకాలంలో జారీ చేయాలని, ప్రజలు తమ జనన, ఆదాయ, కుల ధృవీకరణ, నివాస, డెత్ ఇతర మీ సేవా సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావద్దని, ప్రతిరోజు మీ సేవా దరఖాస్తులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు.

# పల్లిపాడుకు ఎక్స్ప్రెస్ స్టాప్ ఉన్నా ఆపరంటా

## ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్న బస్ డ్రైవర్ కండక్టర్లు..

*కొణిజర్ల అక్టోబర్ 23 ప్రభాత వార్త :*

మండల పరిధిలో పల్లిపాడు గ్రామానికి కి టిఎస్ ఆర్టిసి ఎక్స్ప్రెస్ స్టాఫ్ పెట్టినప్పటికీ, సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, తిరువూరు డిఫోల బస్సుల, కండక్టర్ డ్రైవర్లు నచ్చితేనే ఆపుతారు లేకపోతే ఆపమనే ధోరణిలో తమ సొంత బస్సుల్లా ఇష్టమొచ్చినట్లు వ్యవహారిస్తూ బస్సులను ఆపకుండా ప్రయాణికులను నానా ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క మధిర డిఫో బస్సులు మాత్రమే బస్ స్టాఫ్ రూల్ పాటిస్తున్నాయి... మధిర బస్సు కి ఉన్న స్టాఫ్ మిగతా డిపో బస్సులు కు లేదని డ్రైవర్లు చెప్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా 2002లో అప్పటి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రయాణికుల సౌకర్యార్థం మండల పరిధిలో పల్లిపాడు స్టేజ్ నుంచి వివిధ పనుల నిమిత్తం 10 గ్రామాల వారు అందరూ కలిసి ప్రతి రోజూ కొన్ని వందల మంది ఖమ్మం ప్రయాణిస్తూ ఉంటారు. అందరూ కలిసి ఆనాటి రవాణా శాఖ



మంత్రి వర్యులకు వారి ప్రయాణానికి ఇబ్బంది అవుతుంది అని పల్లిపాడు గ్రామం వైరా మున్సిపాలిటీ లో విలీనం అయినందున పల్లిపాడు గ్రామానికి కూడా ఎక్స్ప్రెస్ స్టాఫ్ పెట్టాలని విన్నవించగా వారు ప్రయాణికుల ఇబ్బందులను ఆరా తీసి వారి బాధలను గుర్తించి పల్లిపాడు కి ఎక్స్ప్రెస్ స్టాఫ్ ఏర్పాటు చేయడం జరిగింది. కొంత కాలం అన్ని డిపోల ఎక్స్ప్రెస్ బస్సులు పల్లిపాడు స్టేజ్ ఆపడం జరిగింది... కొంత కాలం గడిచిన తర్వాత ఒక్క మధిర డిఫో బస్సు మాత్రమే పల్లిపాడు కి స్టేజ్ ఉంది అని బస్ పల్లిపాడు కి టికెట్ కొట్టి పల్లిపాడు సెంటర్ లో ప్రయాణికులను సురక్షి తంగా దించుతున్నది. కానీ మిగిలిన సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, తిరువూరు బస్సుల ప్రయాణికులు పల్లిపాడు స్టాఫ్ ఉంది కదా అని అడిగినప్పటికీ నిర్మొహమాటంగా పల్లిపాడు కి ఎక్స్ప్రెస్ స్టాఫ్ లేదు చెప్తుండడం గమనార్హం. కండక్టర్లు కొట్టే టికెట్ చార్జ్ మాత్రం పల్లిపాడు స్టాఫ్ చూపిస్తున్నా డ్రైవర్లు కండక్టర్లు ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం సోచనీయం. కాగా గత రెండు రోజుల క్రితం ఖమ్మం లో ఇంటర్ చదివే విద్యార్థినిలు ఇందిరా నగర్ లో రాత్రి 7 గంటల సమయంలో సత్తుపల్లి డిపో ఎక్స్ప్రెస్ బస్సు ఎక్కి పల్లిపాడు అని చెప్తే పల్లిపాడు స్టాఫ్ లేదని కండక్టర్ కోపంగా వాళ్ళతో మాట్లాడి, రాత్రి సమయంలో కొణిజర్ల లో బస్సు దింపడం జరిగింది. కొణిజర్ల నుంచి రాత్రి సమయంలో వారు పల్లిపాడు రావడానికి నానా ఇబ్బంది పడవలసి వచ్చిందని వాపోయారు. ఎక్స్ప్రెస్ స్టాఫ్ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా కొన్ని డిపో బస్సులు ఇలా ఇబ్బంది పెట్టడం ప్రయాణికులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇట్టి సమస్యపై ఆర్టీసీ యాజమాన్యఅధికారులు తక్షణమే స్పందించి అన్ని డిపోల ఎక్స్ప్రెస్ బస్సులు పల్లిపాడు స్టాఫ్ నందు ఆగేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## కబడ్డీ పోటీలలో విజేత లింగం స్పందన



*కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8వ, తరగతి విద్యార్థిని లింగం స్పందన ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అభినందిం చారు. 69వ, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో అండర్14 విభాగంలో ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆ టీం లో మద్దులపల్లి విద్యార్థిని స్పందన ఉండ టంతో వారు అభినందించి ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు, పిడి అంజయ్య పాల్గొని విజేతగా నిలిచిన కబడ్డీ జట్టుతో పాటు ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలిచిన విద్యార్థిని స్పందనను అభినం దించడం జరిగింది.

## బేస్‌బాల్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

*నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. రామకృష్ణ తెలిపారు. వరంగల్ ఓసీటీ మైదానంలోని బుధవారం నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నర్సంపేట 9వ తరగతిలో చదువుతున్న విద్యార్థులు అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో జీ. అజయ్, వీ. నాగరాజు ఎంపికయ్యారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, ఝాన్సీ, రామకృష్ణ, రాజేష్, ఖాజా పాష, సురేందర్, చంద్రమోహన్, మానస, కౌసల్య విద్యార్థులు అభినందించారు.

## అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు

*దుగ్గొండి, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని బీసీల హక్కులు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గవర్నర్ అలసత్వాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ జేఏసీ చైర్మన్ బండారు ప్రకాష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ లను దుగ్గొండి మండలంలోని వారి నివాసాల వద్ద ఉదయం ఆరు గంటలకు అరెస్టు చేసి దుగ్గొండి మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కడారి సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఇటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ నిర్వహించబోయే ప్రతి కార్యక్రమాలకు బీసీ లు చురుకుగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాలు ఆపబోమని తెలిపారు.

## మల్లవరంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ





*తల్లాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో అయ్యప్పల మహా పడిపూజా కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. స్థానిక కళ్యాణ మండపంలో ఎర్రి నరసింహారావు స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విగ్రహాలకు పాలాభిషేకం చేసిన అనంతరం 18 మెట్లను అందంగా అలంకరించారు. కార్యక్రమానంతరం ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వరరావు, ఎర్రి రాఘవరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, అంకమరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెండింగ్ బిల్లులను సత్వరమే మంజూరు చేయాలి

*కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :*



గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉ డి ఏ లు, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, జీపీఫ్, టీ ఎస్ జి ఎల్ ఐబిల్లులను వెంటనే మంజూరు చేయాలని పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు గురువారం డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక బిల్లులు, డిఏ లు పెండింగ్ లో ఉన్నాయ ని అన్నారు. దశలవారీగా వాటి నన్నిటిని మంజూరు చేయాలని, అదే విధంగా తెలంగాణ లోని ఉద్యోగ, ఉపాధ్యాయ లకు సంబంధించిన ఉద్యోగుల ఆరోగ్య పథకం కు విధి విధానాలు రూపొందించి ఉద్యోగ ఉపాధ్యాయులందరికి వర్తించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పి. రాములు, టీ. వెంకన్న, నాయకులు ఎన్. వెంకన్న, మురళీధర్ రెడ్డి, హరిప్రసాద్, ఎల్. బాలాజీ, జె. జైబా, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మూన్య, సత్యం, డి. మాలిక, సునీత, గంగ, మాధవి, ఎం. భవాని, హరికృష్ణ, సంతోష్, రాజ్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను సీజ్

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 23(ప్రభాత వార్త)*

అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లును తిరుమలాయపాలెం పోలీసులు గురువారం పట్టుకున్నారు. మండల పరిధిలోని కాకరవాయి శివారు సోలిపురం గ్రామం పాలేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఇసుక తరలిస్తున్నరనే సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. వాగు నుంచి నాలుగు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. సీజ్ చేసిన నాలుగు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఇసుక లారీ పట్టివేత

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త :*

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ మందలపల్లి ఎక్స్ రోడ్ వద్ద గురువారం పోలీసులకు పట్టుబడింది. ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొవ్వూరు ఇసుక ర్యాంపు నుండి తెలంగాణ రాష్ట్రం లో కి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రవేశించిన ఇసుక లారీని లారీ డ్రైవర్ ముప్పిడి గోపి (ఆంధ్రప్రదేశ్ పంగిడి గ్రామం) మందల పల్లి ఎక్స్ రోడ్లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ డి. బాలస్వామి పట్టుకోవడం జరిగింది. పంచినామా నిర్వహించి లారీ సీజ్ చేశామని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తుకు పునాది



*తల్లాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తుకు పునాది అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజా అన్నారు. గురువారం మండల కేంద్రమైన తల్లాడ ఎన్టీఆర్ కాలనీ, అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం అంగన్‌వాడీ టీచర్ శైలజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ విజయలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*తల్లాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*



మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు శీలం ఎ. ్ కి ం ్ వ ు ్మ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో గురువారం నిర్వహించిన మహిళా సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో మహిళలపై చదువుకుంటున్న పిల్లలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. మహిళలను అన్ని విధాల ముందుండి తీసుకెళ్ళే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. మహిళల విషయంలో ఎక్కడ ఏ సందర్భంలో ఏమి జరిగినా ముందుండి నడిపించడానికి ఐద్వా ముందుంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో జరుగు మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరసాని లత, దొడ్డపిన్ని నారాయణమ్మ, ఆలస్యం విజయ, ఎల్లంకి లక్ష్మి, సోదా తులశమ్మ, గార్లపాటి యశోద, పోట్ల లక్ష్మి వేద, విజయమ్మ, పేరసాని విజయ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగవ మహాసభ దుమ్ముగూడెం మండల కేంద్రంలో గౌరీనగర్ ములకపాడులో గల వైయస్ భవన్ నందు ఘనంగా ప్రారంభమైంది. మహాసభ ప్రారంభ సూచిక మధ్యాహ్న భోజన కార్మికురాలు సున్నం సీతమ్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం గౌరీ చిత్రపటానికి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిలకర పద్మ సుల్తాన్ నివాళులు అర్పించారు. నాలుగవ మహాసభ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి




ఏ.జె.రమేష్ మాట్లాడారు. ఈ మహాసభలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీలకర్ర పద్మ, సుల్తాన్ మహాసభకు సంఘీభావంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం, చంద్రయ్య మహిళా సంఘం నాయకురాలు కోర్స చిలకమ్మ సంఘీభావం తెలియజేసారు. కార్యక్రమంలో వెంకట నర్సమ్మ, శివకుమారి, రాణి, కుమారి, సమ్మక్క, శైలజ, నిరుష, నాగదుర్గ, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# పత్తిని సిసిఐలోనే విక్రయించండి

## - సీసీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

పత్తి సాగు చేస్తున్న రైతులకు మద్దతు ధర సిసి కేంద్రాల ద్వారా వస్తుందని ప్రతి రైతు సిసిఐ లోనే విక్రయించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీ పురం లో గురువారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులకు సీసీ కేంద్రం గిట్టుబాటు ధర కల్పిస్తుందని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు పత్తి కొనుగోలు కేంద్రానికి తరలించే క్రమంలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలతో స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన రోజే కొనుగోలు చేపడుతుందని తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు పత్తి కొనుగోలు విషయంలో అందుబాటులో ఉండాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు రైతుల పండించే పంటల దిగుమతులపై సూచనలు సలహాలు అందించాలని తద్వారా రైతన్న వ్యవసాయంపై మక్కువ చూపిస్తారని తెలిపారు. రైతులు అడిగిన వెంటనే అత్యవసర పరిస్థితిలలో సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి నీటిని అందించామని అని గుర్తు చేశారు. సీసీఐకి వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి తేమ శాతం విషయంలో ఇబ్బంది పెట్టవద్దని నిర్వాహకులకు సూచించారు.



మండలంలో 24 వేల ఎకరాలలో పత్తి సాగు చేయటం జిల్లాలోనే మొట్టమొదటి మండలమని అలాంటి మండలంలో ఏ పత్తి రైతు కూడా ఇబ్బంది పడితే దానికి కారకులైన అధికారులపై చర్యలకు వెనకాడమని హెచ్చరించారు . రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకు రాగ తక్షణమే స్పందించి వెంటనే అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ఏడిఏ తాతారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనారిటీ సంఘం కన్వీనర్ మహిముద్ ఖాన్, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్,జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, మార్కెట్ యార్డ్ సెక్రటరీ శారద, మార్కెట్ యార్డు గ్రేడ్ 3 నిర్మల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కండక్టర్‌పై ఇరువురు మహిళలు, ఒక వ్యక్తి దాడి

## - కేసు నమోదు చేసిన పోలీసులు

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**

ఆర్టీసీ కండక్టర్ పై ఇద్దరు మహిళలు,ఒక వ్యక్తి దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ మేరకు బాధిత కండక్టర్ ఉమామహేశ్వరరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఆ ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొనే ఉంది.....భద్రాచలం ఆర్టీసీ డిపో బస్సు ఖమ్మం నుంచి భద్రాచలం తిరిగి వస్తున్న క్రమంలో పాల్వంచ బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు బస్సు ఎక్కుతూ ఫుట్పాత్ పై నుండి లోనికి వస్తు జాప్యం చేశారు. ఈ తరుణంలో అట్టి మహిళలను లోనికి వెళ్ళండి... లేదంటే దిగిపోండి అని చెప్పగా... కోపోద్రిక్తులు అయిన మహిళలు వాగ్వివాదానికి దిగి దుర్భాషలాడారు. అక్కడితో ఆగకుండా తమ అల్లుడైన భద్రాచలం వాసి అలీకు ఇట్టి విషయాన్ని తెలియజేయగా అలీ మరియు ఆ ఇద్దరు మహిళలు కలిసి భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద దాడి చేసి గాయ పరిచారు. విధుల్లో ఉన్న నన్ను గాయపరిచిన ఇరువురు మహిళలు , అలి అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణ ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాచలంలో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

## -పాల్గొన్న ప్రముఖులు


**భద్రాచలం(టౌన్), అక్టోబర్ 23,ప్రభాతవార్త :**



భారతదేశంలో బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలను, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు అన్నారు. వడ్డే రాజుల సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరావుతో పాటు రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్, వడ్డె రాజుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య పాల్గొని మాట్లాడుతూ.... భద్రాద్రిలో వడ్డే రాజుల విగ్రహం



ఏర్పాటు హర్ష నియమన్నారు. శిస్తులు వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపి సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. నొస్సం పాలెగాడు,ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం ఇందులో ముఖ్యమైందన్నారు. ఈ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే రాజుల సంఘం జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, బండారు వెంకట రమణయ్య, బత్తుల నరసింహులు, బత్తుల తిరుపతయ్య, బత్తుల రామారావు, గుంజ చెన్నకేశవ, యువజన అధ్యక్షులు బండారు కృష్ణ, తమ్మిశెట్టి రాము, దండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం నుండి వెంకటాపురం ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి

## -మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికు సిపిఎం వినతి

**భద్రాచలం,ప్రభాతవార్త :**



భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్ళే ప్రధాన రహదారి ఇసుక లారీల వల్ల గుంతలు ఏర్పడి పూర్తిగా దెబ్బతిన్నదని తక్షణమే ఆ రహదారికి కావలసిన నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం బృందం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు సూడి కృష్ణారెడ్డి లు ఉన్నారు.. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ... తక్షణమే తగిన నిధులు మంజూరు చేసి ఆ రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు అభిమానుల రక్తదానం

## -సేవా గుణం చాటుకున్న యువత

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**



సినీ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భద్రాచలంలోని యువ అభిమానులు తమ అభిమానాన్ని కేవలం థియేటర్లకే పరిమితం చేయకుండా, సామాజిక సేవ వైపు మళ్లించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది మంది అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ. తిరుపతిరావు, పట్టణ ఎస్.ఐ. సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "హీరోల అభిమానులు కేవలం వినోదానికే కాకుండా, ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు అభినందించారు. రక్తదానం చేసిన అభిమానులు మాట్లాడుతూ, గతంలోనూ అనేకసార్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి కాపాడామని, ఇలా రక్తదానం చేయడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. తమలాగే ప్రతి ఒక్క హీరో అభిమాని రక్తదానాలు చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, ప్రభాస్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అభిమానులను అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి హీరో అభిమానులు తమ అభిమాన నటుల జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ రక్తదాన శిబిరంలో కరుకు శివకుమార్, ఉదతా సందీప్ రెడ్డి, ప్రభు కుమార్, లోకి, హృదయ్, వినయ్, వెంకీ సహా పలువురు ప్రభాస్ అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం

## - సింఎంఓను కోరిన ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

సింగరేణి లో కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యం గా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని, నిరక్ష ్యల్ల గా వ్యవహరిస్తె సంస్థ మనుగడకు ప్రమాదమని, కార్మికులకు, వారి కుటుంబాలకు, రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను కోరారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ని సందర్శించి అనంతం సి.ఎం.ఓ తో సింగరేణి లో ఉన్న ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాల పై మాట్లాడారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం అన్ని రకాల మెడిసిన్స్ తో పాటు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల గోదావరిఖని, మణుగూరు లో జరిగిన సంఘటన లకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి తో పాటు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ లను, గైనకాలజిస్ట్ లను, పిల్లల డాక్టర్ లను, రేడియాలజిస్టలను, టెక్నీషియన్స్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా రోగ నిర్ధారణ చేసే పరికరాలైన బి.పి మిషన్లు, ఈ.సి.జి, టూడి ఏకో, స్కానింగ్, సి.టి మరియు ఎం.ఆర్.ఐ మిషను లను అందుబాటులో ఉంచాలని, కొన్ని ఏరియా హాస్పిటల్ లో విలువైన వైద్య పరికరాలు ఉన్నా వాటిని నిర్వహించేందుకు సరైన టెక్నిషియన్స్, రేడియాలజిస్టులు లేక లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు మూలన పడి ఉన్నాయని, ముఖ్యంగా గోదావరిఖని లో ఈ పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యం విషయంలో యాజమాన్యం రాజీ పడకుండా అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్స్ కు పంపించి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవడం వల్ల వారు విధులు నిర్వహించక అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్ లు దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయొద్దని, వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాలతో జీవితాలు సర్వనాశనం

## - జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి




**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 23 :**

మాదకద్రవ్యాలకు యువత బానిస అయితే జీవితాలు సర్వనాశనం అవుతాయని జూలూరుపాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మీ ్ర అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు మాదకద్రవ్యాల వినియోగం, వాటి దుష్పరిణామాలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన జరిగే అనర్థాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అంతేగాక వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత చాలా మంది మత్తుపదార్థాల బారినపడి జీవితాలకు విలువ లేకుండా చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. మాదకద్రవ్యాలు మనుషుల్లోని మెదడు, నాడీ మండలంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, వాడే కొద్ది శరీరంలోని గుండె, మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు దెబ్బతిని తీవ్ర అనారోగ్యం చెందుతారని తెలిపారు. ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుందని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా పట్ల కఠిన చర్యలు ఉంటాయని, వీటి నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తించాలని కోరారు. మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాల విషయాల సమాచారాన్ని పోలీసులకు అందించాలని, ఇట్టి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు శాఖాపరమైన చర్యలు కచ్చితంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, విద్యార్థినిలు చదువు పట్ల ఆసక్తిని పెంచుకొని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. తద్వారా తల్లిదండ్రులతో పాటు, విద్య నేర్పిన గురువులకు కూడా మంచిపేరు సాధించి పెట్టినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరాచారి, కానిస్టేబుళ్లు వెంకటేశ్వరావు, సురేష్, నరేష్ రెడ్డి, విద్యాలయం ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఏరియా సమస్యలు పరిష్కరించాలి...

## - ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్



**రుద్రంపూర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

స్థానిక రుద్రంపూర్ లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. అనంతరం రజాక్ మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో ఉన్న సమస్యలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఐఎన్టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరగా పూర్తీ అయ్యేలా చూడాలని నాయకులకు కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, జీదుల రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీలు సకినాల సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, సి.హెచ్.సాగర్, డి శంకర్ బాబు, మల్లికార్జునరావు, నాయకులు భాను కమల్, లెనిన్ బాబు, రోశయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిస్ట్రిక్ట్ లెవెల్ సైక్లింగ్ సెలక్షన్ ట్రైల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని..



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యానగర్ బైపాస్ నందు సైక్లింగ్ సెలక్షన్ ట్రైల్స్ను మన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జెండా ఊపి రేస్ ని ప్రారంభించడం జరిగింది. డిసెంబర్ 2 నుంచి 6 వ తేదీకు వరకు 30 వ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ నేషనల్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్య, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగేందర్ రెడ్డి, ఈసీ మెంబెర్ వై. వి. రావు, సీనియర్ క్రీడాకారుడు ఎండీ బాబ్జి, కోచ్ లు పాల్గొనడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# గంజాయి అమ్మిన, సేవించినా కేసులే...

## - మీ ప్రవర్తన మారకపోతే కఠిన చర్యలు...

## - కౌన్సిలింగ్ నిర్వహించిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**



గంజాయి అక్రమ రవాణా, విక్రయం, సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇకనైనా మీరు ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులతో సంభంధం ఉన్న వ్యక్తులకు గురువారం తన కార్యాలయంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... గంజాయి కేసులలో సస్పెక్ట్ షీట్స్ తెరవబడి ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. గతంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయం, సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రవర్తన మార్చుకోని వ్యక్తులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కష్టపడి సంపాదించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా గడపాలని సూచించారు.డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించడంలో పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించి భాద్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, జూలూరుపాడు సీఐ శ్రీలక్షి ్ర, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఔ

# ఖమ్మంలో 26న క్రీడాంశాల ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

ఈ నెల 26 వ తేదీ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం ఎస్.జి.ఎఫ్ సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్.జి.ఎఫ్ వివిధ క్రీడాంశాల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఖమ్మం జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ రామారావు తెలిపారు. అండర్ 14, అండర్ 17 బాల బాలికల లాన్ టెన్నిస్ క్రీడాంశంలో, స్కేటింగ్ క్రీడాంశంలోనూ, స్విమ్మింగ్ క్రీడాంశంలోనూ, షటిల్ క్రీడాంశంలోనూ, జిమ్నాస్టిక్స్ క్రీడాంశంలోనూ ఆసక్తి కలిగిన బాల బాలికలు వారి ఒరిజినల్ ధృవీకరణ పత్రముతో, డేటా బర్త్ మరియు స్టడీ, బోనాఫైడ్ సర్టిఫికెట్ లతో, సంబంధిత పాఠశాల యాజమాన్యాల ద్వారా ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు గాని, గతంలో మెడల్స్ సాధించిన విద్యార్థులు నేరుగాను ఈ యొక్క సెలెక్షన్ ట్రైల్స్ లో పాల్గొని వారి ఎలిజిబిలిటీని సమర్పించాలని చెప్పారు. త్వరలో 69 వ ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి, సంబంధిత క్రీడాంశాల పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పంపించడం జరుగుతుంది. ఈ క్రీడాంశాలకు సంబంధించినటువంటి కోచ్ లు, పిడి, పిఇటి మిత్రులు, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెచ్.జి.ఎఫ్ సెక్రటరీ సహకరించి, ఈ క్రీడాకారులను ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంకు ఆదివారం, 26వ తారీఖు నాడు పంపి, రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆయా కోచ్ లు సెలక్షన్ కమిటీల ద్వారా ఎంపికలను పూర్తి చేయడం జరుగుతుంది. కాబట్టి క్రీడాకారులు అందరూ హాజరై, క్రమశిక్షణతో ఈ ఎంపికలను పూర్తి చేయుటకు సహకరించవలసిందిగా

# అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

పాల్వంచ మండలం పరిధిలోని దళితుల ద్వారా జగన్నాథపురం, కేశవాపురం,బసవతారక కాలనీ లలో మంజూరు అయిన పలు అభివృద్ధి పనులకు కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పలు శాఖల అధికారులు కాంగ్రెస్ సిపిఐ నాయకులు షాబీర్ పాషా, కొండం వెంకన్న, ముత్యాల



విశ్వనాథం,పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేస్తాం...

## - రోడ్ల పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతోపాటు ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని రేగళ్ల, బావోజీతండా, లోతువాగు పంచాయితీల పరిధిలో ఈజీఎస్ పథకంలో మంజూరైన రూ.44.50లక్షలతో నిర్మించనున్న 8 సిసి రోడ్లకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలో గంగమ్మగుడి గిరిజన గ్రామానికి మంజూరైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈజీఎస్ పథకంలో మండలానికి మరో 60 రోడ్లు, డ్రైన్లు మంజూరయ్యాయని, త్వరలో వాటికి



శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. శంకుస్థాపనలు జరిగిన అభివృద్ధి పనులు నాణ్యతతో పదికాలాలపాటు నిలిచివుండేలా నిర్మాణాలు చేపట్టాలని, ఎలాంటి అవినీతి జరిగినా సహించేదిలేదని, అధికారులు పనులను నిత్యం పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నిర్మాణాల్లో అనుమానం వస్తే ఫిర్యాదు చేయాలనీ సూచించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీనివాస్, దేవరగట్ల రాంబాబు, కంటెం సత్యనారాయణ,

# యువతే ఆదివాసి ఉద్యమ జవసత్వాలు...

## - విజేతలకు బహుమతులు ప్రదానం..

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

ఆదివాసి ఉద్యమ జవసత్వాలు ఆదివాసి యువతనే అని ఆదివాసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర స్పష్టం చేశారు. దీపావళి సందర్భంగా గత 5 రోజుల నుండి లక్ష్మీదేవిపల్లి మండలం, పాత చింతకుంట గ్రామంలో నిర్వహించిన ఆదివాసి వాలీబాల్ టోర్నమెంట్ చివరి రోజు బహుమతులను ప్రధానం చేశారు. పాత చింతకుంట యూత్ స్పాన్సర్డ్ చేసిన ఫస్ట్ ప్రైజ్ విన్నర్ కు తోగ్గూడెం టీం కు షీల్డ్ తో రూ. 15,116, రన్నర్స్ బర్లగూడెం టీం కు షీల్డ్ తో రూ. 7,116 ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వాసం మాట్లాడుతూ... ఆదివాసీలు భవిష్యత్తు హక్కులు చట్టాల సాధనకై ధర్మపోరులో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఆదివాసుల సమస్యల పట్ల దిశానిర్దేశం చేసుటకు యువత అగ్రభాగాన



ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పాత చింతకుంట యూత్ నిర్వాహకులు కోర్స రామదాస్, రామ్ కుమార్, సురేష్, సందీప్ మరియు ఆదివాసి నాయకులు వర్స నారాయణ,ఎలకం రామకృష్ణ, పాయం లక్ష్మీనర్సు, వర్స నరసింహారావు,పడిగా ప్రశాంత్, జోగ రాజబాబు,జానకిరాం వివిధ గ్రామాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సొందే బక్కయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం బండారు గూడెం గ్రామానికి చెందిన సొందే బక్కయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించగా గురువారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బక్కయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి, మండల కాంగ్రెస్ నాయకులు కుంజా



శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, ఖాదర్ పాషా, జెట్టి రామకృష్ణ, ఈర్ల కొండ, సొందే జానీబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - మండల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు మంచి జరిగేలా చర్యలు చేపట్టాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశం మందిరంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మండలంలోని ప్రధాన రహదారి అయిన భద్రాచలం టూ వెంకటాపురం రహదారి నిర్మాణం కోసం రూ.55కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. మండలంలోని అద్దె భవనాల్లో నడుపుతున్న అంగన్‌వాడీ సెంటర్‌లకు నూతనంగా కొత్త భవనాల నిర్మాణం



కోసం ప్రపోజల్ పంపాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పెద్దనల్లబెల్లి గ్రామంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ ప్రక్రియ త్వరలో ప్రారంభం అవుతుందని అధికారులకు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని వ్యవసాయ శాఖకు సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో రామకృష్ణ, ఏవో నవీన్‌కుమార్, పలువురు ఏఈలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయండి

## - బీఆర్ఎస్ పార్టీ దున్నపోతుకు వినతి పత్రం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ధ్వంసమైన రహదారులను తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండలనాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి పరిధిలోని హేమచంద్రపురం గ్రామాల్లో పాడైపోయిన రోడ్లకు తట్టెడు మట్టి రోడ్డు వెయ్యని అధికారులు చాలపెద్ద పెద్దగొయ్యి పడింది. ఈ మార్గం వద్ద ధ్వంసమైన ప్రధాన రహదారులపై నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హేమచంద్రపురం గ్రామంలో ధ్వంసమై, గుంతలమయమై ప్రమాదభరితంగా ఉన్న రహదారులకు వెంటనే ఈ మరమ్మతులు చేయాలని లక్ష్మీదేవి పల్లి లో గుంతలు లెవెల్ మరమ్మతులు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులకు డిమాండ్ చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోరేం చంద్రశేఖర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, రజాక్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు, రాజవరపు మురళి, మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శ్రీను, గోనె సురేష్, బద్రు, అజ్మీర బాలు, కల్లు గద్ద సురేష్, తరాల దాము, తరాల మహేష్, జక్కుల శ్రీను, తరాల మల్లేష్, జల్లారపు ప్రవీణ్, సంగ్నే నాగేందర్ బాబు, నరాల నరేష్, బోసు శివ, సాగంటి రవి, మాలోత్ చిన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# డిఎఫ్ఓ అధికారిక నివాసంలో 8 అడుగుల పాము...

## - పట్టుకున్న స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ వనవిహార్ లోని డిఎఫ్ఓ అధికారిక నివాసంలో సుమారు 8 అడుగుల పాము వచ్చింది. ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగూడెం కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు చెప్పడంతో వెంటనే సభ్యుడు నారదాసు శ్రీకాంత్ (చోటు) తో వెళ్లి సాహసోపేతంగా పట్టి బంధించి దాని పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవ, పర్యావరణ రక్షణ కోసం సాహసం, త్యాగం తప్పవు అని, పాము పట్టే ప్రతి సారి ఎంతో సమయస్ఫూర్తి, ధైర్యం, అనుభవం, అవసరం అని 16 ఏళ్లుగా మానవ,పర్యావరణ రక్షణ కోసం రాత్రి పగలు ఎండ వాన అని తేడా లేకుండా స్నేక్ రెస్క్యూ కోసం

# ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు సీఐ మురళి కఠిన చర్యలు

**- గంధసిరి - పెద్దమండవ మన్నేర్ల నుంచి ఒక్క ర్యాంప్ ద్వారానే ఇసుక రవాణా కొనసాగింపు**





**ముదిగొండ, ప్రభాతవార్త అక్టోబర్ 23:**

ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి, పెద్దమండవ మన్నేర్ల ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. అక్రమ రవాణాకు తావు లేకుండా మున్నేరు వద్ద ఉన్న రెండు మూడు మార్గాలను జెసిబి సహాయంతో గాడితోవ్వించి ఒక ర్యాంప్ ఉంచినట్లుగా సీఐ మురళి తెలిపారు. ఇకపై గంధసిరి, పెద్దమండవ మన్నేర్ల నుంచి ఇసుక రవాణా రెండు మూడు ర్యాంప్ ద్వారా కాకుండా ఒక్క ర్యాంప్ ద్వారానే కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తహసీల్దార్ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల కూపన్ల ఆధారంగానే ఇసుక రవాణా జరగాలని ఆదేశించారు. అనుమతులు లేని వాహనాలు ర్యాంప్ వద్ద అనుమతించబోమని చెప్పారు. అధికారుల అనుమతులు లేకుండా మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ మురళి హెచ్చరించారు. అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎవరూ చట్టాన్ని ఉల్లంఘించరాదని ఆయన స్పష్టం చేశారు. ముదిగొండ మండలంలో ఇసుక రవాణా వ్యవస్థ పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సిఐ మురళి అన్నారు.

# డిసెంబర్ 26న ఎర్ర దండుగా మారనున్న ఖమ్మం

**- ఖమ్మం నగరంలో ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు**

**- ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ**

**- త్యాగాలకు ప్రతిరూపం సిపిఐ పేద ప్రజల అండ ఎర్ర జెండా**

**- వివిధ పార్టీల నుండి 50 కుటుంబాలు పార్టీలో చేరిక**

**- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మేము సిద్ధమే**

**- కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

**- జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



**ఆళ్లపల్లి 23 అక్టోబర్ ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న 5 లక్షల మందితో కని విని ఎరగని రీతిలో ఖమ్మం నగరమంత ఎర్ర దండుగా మారుతుందని శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మండల కార్యదర్శి కొమరం హనుమంతు అధ్యక్షతన వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు అంతర్జాతీయ నాయకులు 40 దేశాల నుండి హాజరుకానున్నారని మన మండలం నుండి భారీగా కార్యకర్తలు కదిలి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని మన దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన రోజు డిసెంబర్ 26 1925న ఆవిర్భించిందని ఈ భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకున్నదని మన దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొదట గర్జించిన ఏకైక పార్టీ మన సిపిఐ పార్టీనని ఈ కమ్యూనిస్టు పార్టీ శతవసంత ఉత్సవాలు పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశవ్యాప్తంగా ఈ ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుపుకుంటున్నారని వారన్నారు మన కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తి కొరకు రాజి లేని పోరాటాలు చేసిందని ఆనాడు పార్టీపై నిషేధం విధించారని అన్నారు. మన కమ్యూనిస్టు పార్టీపై ఎన్నో కుట్రలు మోపి మన నాయకులు జైలుకు పోయిన చరిత్రలు కూడా ఉన్నాయని అయినప్పటికీ కార్మిక విద్యార్థి యుజన రైతు మహిళ ప్రజా సంఘాలను నిర్మించి ఎట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికుల కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ పార్టీ నిర్వహించిందని ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని అలాగే భూమికోసం భుక్తి కోసం నిజామును గద్దె దించడానికి జరిగిన మహోతర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలకు విముక్తి కలిగి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర మన కమ్యూనిస్టు పార్టీ దేనని పోరాటాల ద్వారానే దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులకు పురిటి గడ్డని సర్వదేవభట్ల రామనాథం దేవుని శేషగిరిరావు నల్లమల గిరి ప్రసాద్ మహమ్మద్ రజబ్ అలీ తదితరులు పోరాటయోధులు మన ఖమ్మం జిల్లా వాసులు కావడం ఎంతో గర్వకారణం మని తొలి నుంచే కమ్యూనిస్టులను కన్నతల్లిలా ఆదరించి అనేక విజయాలు అందించిందని 1952 1957 రెండు పర్యాయాలు పార్టీకి అఖండ విజయాలు అందించిందని అనేక పరియాలు ఖమ్మం జిల్లా నుంచి పలువురు కమ్యూనిస్టు పార్టీ నుండి శాసనసభ్యులుగా గెలుపొందారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వందల గ్రామాలలో పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేసిన చరిత్ర మన కమ్యూనిస్టు పార్టీ దేనని ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఖిల్లాగా పేరెన్నికైనదని ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం చట్టం తీసుకురావడానికి సిపిఐ ఎనలేని కృషి చేసిందని అటవిహక్కుల చట్టం కింద దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షల పైగా కుటుంబాలకు కోటి ఎకరాల భూమి పై అక్కు పొందేందుకు సిపిఐ పార్టీ ఎనలేని కృషి చేసిందని ఈ నేపథ్యంలోనే దేశంలో రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలను తెచ్చారని వీటిని రద్దు చేయడంకోసం సిపిఐ పోరాడుతున్నదని దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత గురించి సిపిఐ నిరంతర కృషి చేస్తుందని దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని డిసెంబర్ 26న జరిగే శత వసంతాల ముగింపుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మళ్లీ ఖమ్మం ఎర్ర జెండా ఎర్ర దండుగ కనపడాలని ఈ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షి ణాది రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది ప్రజలు పాల్గొంటున్నారని కావున ఉద్యమ శ్రేయోభిలాషులు రైతులు ఉద్యోగులు కార్మికులు అన్ని తరగతుల ప్రజలు ఖమ్మం నగరంలో జరగే శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. అలాగే ఎన్నికలు ఎప్పుడు నిర్ణయించిన మేము సిద్ధమేనని కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని ఎవరి ప్రలోభాలకు లొంగాల్సిన అవసరం కమ్యూనిస్టులకు లేదని వివిధ గ్రామాల నుండి ఈరోజు కమ్యూనిస్టు పార్టీలో సుమారు 50 కుటుంబాలు ఆహ్వానించడం జరిగిందని వారందరికీ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎర్ర జెండాను కాపాడాల్సిన బాధ్యత మీ అందరిపై ఉన్నదని వారన్నారు రాబోయే రోజులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ తమ సత్తా చూపించే రోజు ఆసన్నమైనదని ఆ రోజు కోసం ఎదురు చూస్తున్నామని విజయమే లక్ష్యంగా పోరాడాలని ప్రజా సమస్యల పరిష్కారానికి అందరిని కలుపుకొని వెళ్తామని మండల సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు కృషి పాత్ర పోషిస్తామని ఈ మండలంలో అభివృద్ధిలో తమ పార్టీ యొక్క పాత్ర ఉన్నదని వారన్నారు కనుక అందరూ ఐక్యంగా కలిసి పని చేద్దామని మన కమ్యూనిస్టు పార్టీ ఇది పేదల పక్షాన పనిచేస్తుందని పేదల అండగా ఉంటుందని ఇది గమనించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య జిల్లా సమితి సభ్యులు గొగ్గల కృష్ణ మండల సహాయ కార్యదర్శి నరేడ్ల రాంబాబు వజ్జపగడయ్య ఎస్కే రహీం గుంతోజు సదానంద మల్లేష్ గుంతోజు శివ వగలబోయిన రమేష్ తదితరులు

# అంతర్గత తనిఖీలు

**కల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామ సమాఖ్యల పుస్తకాలను గురువారం స్త్రీ శక్తి భవనంలో అంతర్గత తనిఖీలు నిర్వహించారు. గ్రామ సమాఖ్యలో ఉన్న 16 రకాల అంతర్గత లావాదేవీల పుస్తకాలను ఐకెపి కార్యాలయంలో తనిఖీల అధికారులు ప్రసాద్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి లు 2025 మార్చి 31 లోపు నిర్వహించిన లావాదేవులపైతనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సమైక్యాలలో ఉన్న పుస్తకాలు ప్రతి నెల అప్పులు పొదుపులతోపాటు ప్రతి లావాదేవీలు తప్పనిసరిగా రికార్డులలో నమోదు చేసి ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా సమైక్యలను క్రమశిక్షణ పద్ధతిలో ప్రతినెల సమావేశాలలో నిర్ణయాలను తీర్మానాలను రికార్డులలో నమోదు చేసి ఉంచాలని వారు వివోఏలకు సలహాలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం, అశోక రాణి, సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు




# సోలార్ పవర్ సరఫరా చేసే విద్యుత్తు లైన్ల ఏర్పాట్లపై పరిశీలన

**అక్టోబర్ 23 ప్రభాతవార్త ఎర్రుపాలెం:**



మధిర సబ్ డివిజన్ పరిధిలో ఎర్రుపాలెం మండలం వెంకటాపురం సబ్ స్టేషన్ కు అనుసంధానంగా సోలార్ విద్యుత్తు అందించే క్రమంలో భాగంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రాజుపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో ప్రస్తుతం ఉన్న వెంకటాపురం సబ్ స్టేషన్ కు సమీపంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును సరఫరా చేసేందుకు ఏర్పాటు చేయబోయే విద్యుత్తు లైన్స్ ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళా స్వయం సహాయక గ్రూపులకు ఆర్థిక స్వాలంబన చేకూర్చే విధంగా ఎస్ జి హెచ్ గ్రూప్ నిర్వహణలో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి గావించి దానిని వెంకటాపురం సబ్ స్టేషన్ కు అనుసంధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ, సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏడిఈ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్ఫార్మర్స్ ఏఈ భోజ్య, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనూష, ఎర్రుపాలెం మండలం ఎండిఓ సురేందర్, ఏపీఎం హరి నారాయణ పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**- గ్రామాల అభివృద్ధి, రాజకీయ పరిణామాలపై చర్చ**

**- దూప దీప నైవేద్యం పథకం అమలుకు కృతజ్ఞతలు**

**ముదిగొండ ప్రభాతవార్త, అక్టోబర్ 23:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వనం వారి కృష్ణాపురం, ముత్తారం గ్రామాల అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ సభ్యులు చెన్ను అమ్మయ్య, కాకి వీరభద్రం లు గ్రామాల అభివృద్ధి కోసం పలు వినతిపత్రాలు ఉప ముఖ్యమంత్రికి ఇచ్చారు. గ్రామాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై అవగాహన పొందిన ఉప ముఖ్యమంత్రి గారు, "కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మీ అందరికీ పూర్తి అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. దూప దీప నైవేద్యం పథకం విజయవంతంగా అమలు చేస్తున్నందుకు, అలాగే గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి విక్రమార్కకి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇది డంపింగ్ యార్డ్... కాదు!!

- చెత్తాచెదారంతో దర్శనమిస్తున్న ప్రకాశం స్టేడియం
- పట్టించుకోని సింగరేణి
- ఇబ్బందులు పడుతున్న వాకర్లు, క్రీడాకారులు

కొత్తగూడెం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



ప్రకాశం స్టేడియంలో ఉన్న ఖాళీ మద్యం బాటిళ్లు



చెత్తా చెదారంతో డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ప్రకాశం స్టేడియం

ఇది ఎక్కడో మారుమూల ప్రాంతమో... లేక జనావాసాలకు దూరంగా ఉండే స్థలమో... అది కాకుండా ఊరికి అవతల ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ అనుకుంటే మీరు పొరబడినట్టే... ఎందుకంటే ఇది జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ నడిబొడ్డున ఉన్న సింగరేణి ప్రకాశం స్టేడియం... అయితే స్టేడియంలో ఉన్న చెత్తాచెదారాన్ని సింగరేణి తొలగించకపోవడంతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తోంది... దీంతో ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో వాకింగ్ చేసేవారు అదేవిధంగా వివిధ క్రీడా పోటీలను ప్రాక్టీస్ చేసే వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## - ఇది డంపింగ్ యార్డ్... కాదు!!

సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రతి కార్యక్రమం ప్రకాశం స్టేడియంలోనే నిర్వహిస్తారు అదేవిధంగా సింగరేణి క్రీడా పోటీలు కూడా ఇక్కడే జరుగుతాయి. వీటితోపాటు ప్రైవేట్ మీటింగ్లో కూడా ఇతర కార్యక్రమాలు కూడా ఈ గ్రౌండ్ లోనే నిర్వహిస్తారు. ఎందుకంటే జిల్లా కేంద్రం నడిబొడ్డుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారందరికీ అందుబాటులో ఉంటుంది. అయితే ఇటీవల జరిగిన దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా వ్యాపారస్తులు షాపులు ఏర్పాటు చేసుకొని ఇక్కడ అమ్మకాలు చేపట్టారు. షాపులు ఏర్పాటు చేసుకోవడానికి యాజమాన్యం పర్మిషన్ ఇచ్చింది. అయితే సదర్ షాపుల నిర్వాహకులు అమ్మకాలు పూర్తయిన తర్వాత తమ సామాగ్రిని తీసుకొని వెళ్ళిపోయారే.. కానీ చెత్తాచెదారం మొత్తం అలానే వదిలేశారు. దీంతోపాటు ఆ పరిసర ప్రాంతాల్లో ఖాళీ మద్యం సీసాలు తారసపడడంతో... అసలు బాణసంచా షాపులు నిర్వహణకు పర్మిషన్ ఇచ్చారా లేకపోతే ఏదైనా పార్టీలు చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారా అంటూ వాకర్లు ఆరోపిస్తున్నారు.

## - పట్టించుకోని సింగరేణి

దీపావళి పండుగ ముగిసి మూడు నాలుగు రోజులు అవుతున్న ప్రకాశం స్టేడియంలో శుభ్రం చేయకపోవడం పట్ల వాకర్లు క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడంలేదని పరిశుద్ధ కార్మికులతో శుభ్రం చేయించకుండా అలానే వదిలేసారంటూ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి గ్రౌండ్లో ఉన్న చెత్తాచెదారంతో పాటు ఖాళీ మద్యం సీసాలను తొలగించాలని కోరుకుంటున్నారు.

# ట్రైనింగ్ పూర్తి చేసుకున్న యువకులు సమయాన్ని వృధా చేసుకోకండి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం,ప్రభాతవార్త :

నిరుద్యోగులైన గిరిజన యువకులు ఐటీడీఏ వైటిసి ద్వారా ఎల్ఎంవి,వరంగల్ జోనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కాలేజ్‌లో హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణ తీసుకున్న వారు శిక్షణ పూర్తి అయిన తర్వాత సమయాన్ని వృధా చేయకుండా వివిధ సంస్థలను సంప్రదించి డ్రైవర్ ఉద్యోగాలు పొంది తమ కుటుంబాన్ని పోషించుకొని జీవితంలో స్థిరపడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువకులకు సూచించారు. గురువారం తన ఛాంబర్‌లో జోనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కాలేజ్ టిఎస్ఆర్టిసి వరంగల్ హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ తీసుకున్న గిరిజన యువకులను హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణ ఏ విధముగా నేర్చుకున్నది యువకులను అడిగి తెలుసుకుని వారికి శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్లు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల రోజులపాటు వైటిసిలో డ్రైవింగ్ శిక్షణ తీసుకొని, హెచ్ఎంవి శిక్షణ వరంగల్ లో తీసుకున్నందున డ్రైవింగ్ ఏ విధంగా చేయాలో పూర్తిగా అవగతం చేసుకొని ఉంటారని, కానీ పూర్తిస్థాయిలో డ్రైవింగ్ నేర్చుకున్న గిరిజన యువకులకు భద్రాద్రి కొత్తగూడెం, భద్రాచలంలో ఆర్టీవో ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడానికి కృషి



చేస్తానని ఆ లైసెన్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎక్కువ శాతం డ్రైవర్ ఉద్యోగాలు విమానాశ్రయాలు, నవత ట్రాన్స్పోర్ట్ సింగరేణి బొగ్గు గనులలో తప్పనిసరిగా డ్రైవర్లు అవసరం పడతారని, అటువంటి సంస్థల ప్రతినిధులను సంప్రదించి ఉద్యోగాలు పొందాలని అన్నారు. రెండు మూడు నెలల్లో మీరు తప్పనిసరిగా ఏదో ఒక కంపెనీలో డ్రైవర్ ఉద్యోగాలలో పనిచేస్తున్నట్లు తన దృష్టికి రావాలని, డ్రైవర్ ఉద్యోగాలు పొందిన తర్వాత మీ వ్యక్తిగత రక్షణతో పాటు ప్రజల రక్షణ మరియు మీ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని చాలా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఎటువంటి మత్తు పదార్థాలు తీసుకోకూడదని, డ్రంకన్ డ్రైవ్ కు దూరంగా ఉండాలని, మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని వేరే గిరిజన యువకులు డ్రైవర్ శిక్షణ తీసుకొని జీవనోపాధి పెంపొందించుకుంటామని మక్కువ చూపించి ముందుకు వస్తే తప్పకుండా వారికి డ్రైవింగ్ శిక్షణ అందించి వారు కూడా జీవితంలో స్థిరపడే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 23, ప్రభాతవార్త:** స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వివిధ విభాగాలలో విజయం సాధించిన విద్యార్థులను ఇన్వెస్టిట్యూర్ వేడుకలలో బాధ్యతలు అప్పగించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ ఇన్స్పెక్టర్ కొప్పుల సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరిలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవడం అవసరమని ఫలితంగా జీవితంలో అనేక విజయాలను సొంతం చేసుకోవచ్చు అని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ పాఠశాల ఎన్నికలలో గెలుపొందిన వారిని



అభినందించారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టి.యల్.యన్. శర్మ , స్కూల్స్ డి.జి.ఎం. చేతన్ మాధుర్, డీన్స్ కె.వి.ఆర్, నవీన్, ఎం సత్యనారాయణ, హరినాథ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,

# మర్రిగూడెంలో దారుణ హత్య...

- తల భాగాన్ని కోసి, శవాన్ని వాగులో పడేసిన వైనం..
- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు...
- మంత్రగాడనే నేపంతో వ్యక్తి హత్య

రుద్రంపూర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:





నందయ్య ఫైల్ ఫోటో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచు పల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో దారుణం జరిగింది. గ్రామా పెద్ద నందయ్య అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపింది. తల భాగాన్ని కోసి, శవాన్ని వాగులో పడేశారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన నిన్న రాత్రి చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. మంత్రాల నేపథ్యంలో నందయ్య అనే వ్యక్తి ని అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ హత్య ఘటనకు సంబంధించి 2 టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# వైద్య విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



వైద్య విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల అన్ని విభాగాలు, వసతులు, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ కలెక్టర్ కొత్తగా నిర్మాణంలో ఉన్న హాస్టల్ వసతి భవనాన్ని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌ఎంబీ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య కళాశాల అభివృద్ధి అంటే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి అని,వారికి సౌకర్యవంతమైన వసతి, పరిశుభ్రమైన ఆవరణ, ఉత్తమ విద్యా వాతావరణం, ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండాలి అన్నారు. వైద్య విద్యార్థుల భవిష్యత్తు దేశ ఆరోగ్య రక్షణకు పునాది అవుతుంది కాబట్టి కళాశాల అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు. కళాశాల ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలను నాటలని, విద్యార్థులలో పర్యావరణ స్ఫూర్తి పెంపొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు సులభంగా కళాశాలకు చేరుకునేలా బస్సు ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసి బస్సు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన వాతావరణం కల్పించేందుకు ల్యాబ్‌లు, లెక్చరర్ గ్యాలరీ, క్లాస్‌రూములు, లైబ్రరీ వంటి కళాశాల విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందించేందుకు అవసరమైన మౌలిక వసతులపై పూర్తి నివేదికను సమర్పించాలనీ, దానిపై ప్రాధాన్య క్రమంలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది లెక్చరర్ గ్యాలరీ ఏర్పాటుకు విజ్ఞప్తి చేయగా, దానిని త్వరలోనే అమలు చేసేలా చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పర్యటనలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, డాక్టర్ సురేష్ బాబు వార్డెన్, కోటేశ్వరరావు ఏడిఈ, అధ్యాపకులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బార్ అసోసియేషన్‌ను సందర్శించిన విష్ణువర్ధన్ రెడ్డి

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బార్ కౌన్సిల్ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి హజరై, ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఎన్నికల గురించి, బార్ అసోసియేషన్ సభ్యుల సమస్య లపై బార్ కౌన్సిల్ లో పరిష్కరించిన విషయాలను వివరించారు. అలాగే రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 31లోపు జరుగుతాయిని చెప్పారు. ఈ కార్యక్రమం లోబార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, కార్యదర్శి గద్దల దిలిప్, విజయశాంత, మద్ది శ్రీనివాస్ రెడ్డి, షేక్. లతీఫ్, మందడపు శ్రీనివాసరావు, బిచ్చాల తిరుమలరావు, జి. వి. లక్షి ్మ నారాయసీనియర్, జూనియర్,



మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .

## పత్తి కొనుగోలు ప్రారంభించిన సిసిఐ

**- సీసీఐ మద్దతు ధర రూ.8,110**

**- మొదటిరోజు 25 క్వింటాల మాత్రమే పత్తి కొనుగోలు**

**ఖమ్మం అక్టోబర్ 23 గాంధీచౌక్ (ప్రభాతవార్త) :**

సీసీఐ ద్వారా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకు రాలు జి లక్షీ ్మబాయి ప్రారంభించారు 8 నుండి 12 తేమ ఉన్న పత్తికి 8110 రూ దరగా నిర్ణయించారు. మొదటిరోజు 25 కింటాలు మాత్రమే రైతుల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. అధిక వర్షాల వల్ల పత్తిలో నాణ్యత లోపించిందని, రైతులు తెచ్చే పత్తి 20 కన్నా తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఆరువేల రూపాయల, నుంచి 7000 వరకే ధర పలుకుతుందని మార్కెటింగ్ శాఖ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో



అన్ని పంటలకు ప్రతి సంవత్సరం 35 కోట్ల రూపాయల కొనుగోలు, అమ్మకాల జరుగుతుందని తెలియజేశారు పత్తి రైతులకు ఏమన్నా ఇబ్బంది కలిగితే సలహాల కోసం గ్రీవెన్స్ టోల్ ఫ్రీ ఈ నెంబర్ 18005995779 కి ఫోన్ చేయగలరని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకురాలు జి లక్షీ ్మబాయి తెలియజేశారు.

## శరవేగంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులు

**- మార్కెట్ అభివృద్ధికి 155.03 కోట్ల నిధుల మంజూరు**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్**

**ఖమ్మం అక్టోబర్ 23 గాంధీ చౌక్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్లలో ఒకటైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం రూ 155.03 నిధులు మంజూరు చేయడం జరిగింది. 2025 జనవరి 18 తారీఖున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. మార్కెట్ అభివృద్ధి నిర్మాణ పనులకు 18 నెలల కాలం అంటే 2026 జూన్ వరకు వ్యవధిగా నిర్ణయించడం జరిగింది. కానీ 2026 సంక్రాంతి పండుగ వరకు మార్కెట్ని ప్రారంభించాలని, మిర్చి రైతులకు అందుబాటులో ఉండేలాగా కృషి



చేస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోనే సాంకేతికంగా అన్ని సౌకర్యాలతోటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ గా ఉండటం గమనార్హం అన్నారు. ఖమ్మం మార్కెట్ కి సరిహద్దు జిల్లాలు మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం నుండి కాకుండా మన పక్క రాష్ట్రం ఆంధ్రలోని ఎన్టీఆర్ జిల్లాల నుండి కూడా రైతులు పత్తి, మిర్చి, పప్పు ధాన్యాలు అమ్మకాలు కొనుగోలు చేయడం జరుగుతుంది ఇంతటి ప్రతిష్టాత్మకమైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులు శర వేగంగా పూర్తి చేసుకొని రైతులకు అందుబాటులో ఉండాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## రైల్వే స్టేషన్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ

**- ప్రజా సౌకర్యాల దిశగా ఖమ్మం మున్సిపల్ చర్యలు వేగం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 23:**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా రాకపోకలను సులభతరం చేయాలనే లక్ష ్యంతో రహదారి విస్తరణ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఉన్న 60 అడుగుల రోడ్డుతో పాటు పోస్ట్ ఆఫీస్ రోడ్డును వెడల్పు చేసి అభివృద్ధి చేయడానికి మున్సిపల్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న షాపులు, నిర్మాణాలు, గోడలు, తాత్కాలిక నిర్మాణాలు వంటి ఆక్రమణలను తొలగించే పనులు వేగంగా సాగుతున్నాయి. సంబంధిత దుకాణ యజమానులు మరియు గృహ యజమానులకు ముందుగానే సమాచారం అందజేసి, రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు సూచించారు. అధికారుల నోటీసుల అనంతరం, పలు యజమానులు స్వయంగా తమ షాపులు మరియు గోడలను తొలగించగా, కొంతమంది పై మున్సిపల్ సిబ్బంది స్వయంగా చర్యలు తీసుకున్నారు. రోడ్డు విస్తరణ పనుల వల్ల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి, వాహనదారులు, ప్రయాణికులు సులభంగా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడనుంది.



ముఖ్యంగా రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, మార్కెట్ ప్రాంతాలకు వచ్చే ప్రజలకు ఈ పనులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు. అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యం కోసం ఈ రోడ్డును విస్తరిస్తున్నాం. రహదారి పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. పక్కనే ఉన్న నాళాలు, విద్యుత్ లైన్లు, డ్రైనేజ్ వ్యవస్థలను కూడా పునరుద్ధరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు. ఖమ్మం నగర అభివృద్ధి పట్ల ప్రజలు సహకరించాలని కోరుతూ అధికారులు పేర్కొన్నారు. నగరాన్ని శుభ్రంగా, సుందరంగా, ఆధునికంగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా మున్సిపల్ సంస్థ అడుగులు వేస్తోందని

## ఈ నెల 26న నెల నెలా... వెన్నెల

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ఈ నెల 26 తేదీన నెల నెలా... వెన్నెల 99వ నెల కార్యక్రమం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు సాయంత్రం 6 గంటలకు ఉంటుందని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కె దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్షీ ్మనారాయణ లు. ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల కార్యక్రమాలలో భాగంగా విజయవాడ సాంస్కృతిక సమితి వారి "మమ్మల్ని బ్రతకనివ్వండి" నాటిక ప్రదర్శన ఉంటుందని మరియు స్థానిక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం, మహబూబాద్ ఖజానా శాఖాధికారి వెంటపల్లి సత్యనారాయణ ఆత్మీయ అతిథులు రిటైర్డ్ ప్రొఫెసర్ డిపిసి రావు వైస్ ప్రెసిడెంట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సోమా నరసింహారావు తదితరులు పాల్గొంటారని కావున ఖమ్మం నగర ప్రజలు, కళాకారులు, కళాభిమానులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు .




## నేడు జంగాల ఉచిత వైద్య శిబిరం


**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 23(ప్రభాతవార్త):**



ఖమ్మం కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ లో జంగాల రాజేశ్వరరావు లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరామ్ లివర్, గ్యాస్ట్రో ఆసుపత్రి యాజమాన్యం గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో గృహం వద్ద, స్వయంభు అభయ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ వైద్య శిబిరాన్ని డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని స్థానిక కార్పొరేటర్, డాక్టర్ జంగాల సునీల్ కోరుకుంటున్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ భేటి

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ గారు బేటి అయ్యారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ కేటీయించిన ఇంటి స్థలం సంబంధించి సమస్యలపై విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పక్రీయ మొదలుపెట్టారని, త్వరలోనే సమస్యకు పరిష్కరం లభిస్తుందని తెలిపారు.

## నర్సింగ్ స్టూడెంట్స్ క్యాపింగ్ డే సెరోమని

**ఖమ్మం వైద్య విభాగం,అక్టోబర్ 23(ప్రభాతవార్త):**

ఖమ్మం నగరం లోని టేకులపల్లి (వి) లోని ఎం.పి.హెచ్.డబ్ల్యు.(స్త్రీ )ట్రైనింగ్ స్కూల్‌లో జిల్లా మేనేజర్ విజయలత ఆధ్వర్యంలో"క్యాపింగ్ డే కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. కళావతి బాయి హాజరై విద్యార్థినులను ఆశీర్వదించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డీ.పీ.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ , వైద్యాధికారులు, బోధక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ.. ట్రైనింగ్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థినులు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని, తమ సేవలను సమాజానికి అంకితం చేయాలని, విద్యార్థినులు వైద్య సేవా ప్రమాణాలు తీసుకొని తమ వృత్తిపట్ల నిబద్ధతను ప్రకటించాలన్నారు .క్యాపింగ్ డే వేడుక ఎంతో ఉత్సాహంగా, గౌరవప్రదంగా సాగింది.

# సమిష్టిగా ముందుకు సాగాలి

- డిసెంబర్ 26న సీపీఐ సభను విజయవంతం చేయాలి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23ః

ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగనున్న సీపీఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, కార్యకర్తలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మణుగూరు మండల, పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు ముగింపు అవుతున్న సందర్భంగా ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు, ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు వివిధ రాష్ట్రాల నాయకుల నుంచి పెద్ద ఎత్తున నాయకులు,40 దేశాలను ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఇప్పటి నుంచి గ్రామాల్లో కార్యకర్తలు సభ విజయవంతం కోసం పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్నా లక్ష్మీకుమారి, జక్కుల రాజబాబు, దుర్గాల సుధాకర్, జంగం మోహన్‌రావు, సొందే కుటుంబరావు, ఎడారి రమేష్, భిక్షం, జీవీ, సమ్మక్క, నిర్మల, సుజాత, ఉషారాణి, సర్వర్, వేర్పుల నరేష్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పాఠశాలను పరిశీలించిన డీడబ్ల్యూవో స్వర్ణలత లేనినా



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23ః

మణుగూరు మండలంలో గురువారం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మండలంలోని సంతోష్‌నగర్ గ్రామంలో గల శ్రీ సత్య సాయి ప్రత్యేక అవసరాల పాఠశాలను సదర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, పాఠశాల నిర్వాహకులు టి. నాగమణి, దుర్గా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రారంభించాలి



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23ః

మణుగూరులో ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రారంభించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఈఎస్ఐ ఖమ్మం బ్రాంచి మేనేజర్ సాయికుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎస్డీ నాసర్‌పాషా, అంగోత్ మంగీలాల్, కాంతారావు, శ్రీకాంత్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య



కల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన కోనూరు జశ్విత (17) గురువారం ఉదయం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి వెంకట్ ,తల్లి పుల్లమ్మ లు తెలిపారు. ఈ విషయమై కల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పేరువంచ కుచెందిన ఓ యువకుడు ప్రేమ వేధింపుల వలన మరణించినట్లు తల్లిదండ్రులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిత తెలిపారు. విద్యార్థిని కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. దీంతో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు. విద్యార్థి ఆత్మహత్య. కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన కోనూరు జశ్విత ( 17) గురువారం ఉదయం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి వెంకట్ ,తల్లి పుల్లమ్మ లు తెలిపారు. ఈ విషయమై కల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. పేరువంచ కుచెందిన ఓ యువకుడు ప్రేమ వేధింపులు వలన మరణించినట్లు తల్లిదండ్రులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిత తెలిపారు. విద్యార్థిని కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. దీంతో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు. విద్యార్థిని భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బృహత్కరకార్యం

-మారుమూల సరిహద్దు హెల్త్‌క్యాంపు

-సుమారు 600ల మందికి ఆపరేషన్‌లు నిర్వహించిన వైనం





దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

అంధత్వనివారణ, గిరిజన సంక్షేమం కొరకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న బృహత్కర కార్యాలు ఔరా అనిపిస్తున్నాయి. ఏకంగా ఇప్పటి వరకు 600ల మందికి నేత్రశస్త్ర చికిత్సలు చేశారంటే అతిశయోక్తి కలుగకమానదు. వివరాలలోకి వెళితే ... దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన మారాయిగూడెంలో లయన్స్ క్లబ్ ఎఫ్ జటాయు ఆధ్వర్యంలో నేత్రవైద్యచికిత్స శిబిరం విజయవంతం అయ్యింది. లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయు అధ్యక్షుడు నక్కా వెంకన్నయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, ఎంసీ మెంబర్ వై.సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ శిబిరంలో 150 మందికి కంటి వైద్యపరీక్షలు చేయగా 30 మంది కంటి ఆపరేషన్‌లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. అంధత్వ నివారణ కొరకు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్‌ల సహకారంతో నిర్వహించడం జరిగిందని, ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ వారి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరం ద్వారా 600 మందికి కంటి ఆపరేషన్‌లకు ఉచితంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని, వీరిని 15 బ్యాచ్‌లుగా తరలించామని, ఈ కార్యక్రమానికి ఐఆర్‌సీఎస్ భద్రాచలం, మారుతీ నర్సింగ్‌హోమ్ కళాశాల, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయు స్వచ్ఛంద సంస్థల సహకారంతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎఫ్ జటాయు సెక్రటరి బీ.రామునాయక్, పీ.కమలా రాజశేఖర్, జీ.రాజారెడ్డి, బీ.బాల్యా, శాంతారావు, బీ.వీరన్న,కామేష్,చక్రి, దత్తు, మల్లికార్జున్,సంజీవరావు, ఆంజనేయులురెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.




# కోతల సమయంలో అకాల వర్షాలు, ఆందోళనలో రైతన్నలు

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 23:



మండల వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. మరోపక్క అకాల వర్షాలు పడటంతో రైతన్నలు కోసిన ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం పండించి పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు పడటంతో రైతన్నలు పండిన పంటను కాపాడుకోలేక ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే కోతలకు సిద్ధంగా ఉన్న పంటచేలు అకాల వర్షాలు కారణంగా నేలకొరిగి ధాన్యం తడవడమే కాకుండా,మిషన్ లతో పంటను కోయడానికి సైతం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొంచెం ఆలస్యంగా మొదలైన వానలు పంట చేతికి వచ్చిన రైతులను వదలకుండా నష్టాన్ని చవిచూసేలా చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి ధాన్యం తడవకుండా రైతులకు పాలిథిన్ పట్టాలను అందించాలని,అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని సైతం ఎటువంటి తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో రైతులు పండించిన వరి ధాన్యం ఆరబెట్టుకోవటానికి స్థలం లేక రోడ్లపై రాశులు పోసుకునే పరిస్థితి నెలకొంది.ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు సెంటర్లను తక్షణం ఏర్పాటు చేసి రైతుల పండించిన పంటను కొనుగోలు సెంటర్లోనే ఆరబెట్టుకోవటానికి వీలుగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.రైతులు పండించిన పంటను కోసుకునే సందర్భంలో వాతావరణ పరిస్థితులను గమనించిన తర్వాతే కోతలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఏది ఏమైనా రైతులు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చి లబ్ధి పొందే లోపు అకాల వర్షాల కారణంగా కొంత నష్టాన్ని చవిచూడటం విచారకరం.

# ఈఎస్ఐ వైద్య సేవలు వరం

-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 23ః



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వైద్యసేవలు వరం అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు కార్మికుల ఈఎస్ఐ వైద్య సేవలు అందజేయడం కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని, ఎంతో లబ్ధి చేకూర్చుతుందన్నారు. ఈ సమావేశంలో ఈఎస్ఐ ఖమ్మం బ్రాంచి మేనేజర్ సాయికుమార్, ఏరియా అధికారులు బి. శ్రీనివాసాచారి, సలగల రమేష్, వరప్రసాద్, తిరుపతి, శ్రీనివాస్, సురేష్, ప్రవీణ్‌కుమార్, చంద్ర కిరణ్, సాయి శ్వేత, వంశీకృష్ణ, సాయిమౌనిక, ఏరియా కార్మిక సంఘాల నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణంరాజు, ఎస్డీ నాసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వైరస్ తెగుళ్లకు నివారణ ఒకటే మార్గం

## - సైద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టీ.భరత్

ఇల్లందు రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :



పంటలలో వైరస్ తెగుళ్ళకు మందు లేదని నివారణ ఒకటే పరిష్కార మార్గమని సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టీ. భరత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పూబెల్లి గ్రామపంచాయతీ లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బృందం క్షేత్ర సందర్శన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్తి పంట పరుస్తా వాతావరణ పరిస్థితుల్లో గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు 1 మి. లి. ప్రోఫీనో పాస్ లేదా 1.5 గ్రాముల ధీయోడి కార్బన్ ను లీటర్ నీటిలో కలిపి పిచ్చికారి చేయాలన్నారు. ఎకరానికి 5,6 లింగాకర్షణ బుట్టను అమరిస్తే పురుగు ఉధృతిని తగ్గించవచ్చు అన్నారు. పత్తిలో కాయ కుళ్ళు లక్షణాలు కనిపిస్తే వర్షాలు తగ్గాక 0.2 గ్రాముల ప్లాంట మైసిన్ తో పాటు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కందిలో చివర్లు త్రుంచుకోవడం చేసుకుంటే మొక్క క్రింది నుండి ఎక్కువ సంఖ్యలో కొమ్మలు రావడం వలన కాత పూత వచ్చి దిగుబడి పెరగడానికి ఆస్కారం ఉంటుందన్నారు. కాకరలో పండు ఈగ పూత దశలో గుడ్డు పెడుతుందన్నారు. పూత, పిందెలోకి చేరి కాయలు తిని నష్టపరుస్తుందన్నారు. కాయలు వంకర తిరిగి చిన్నవిగా అవుతాయన్నారు. పూత, పింద దశలో మలాధియాన్ 600 మి. లి ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు.10 మి. లి లీటర్ల మలాధీయాన్ తో పాటు 100 గ్రాముల చక్కెరను లీటర్ నీటిలో కలిపి ద్రావణాన్ని ప్లాస్టిక్ పళ్ళల లో పోసి పొలంలో పెట్టాలన్నారు. ఇది విషపు పురుగుకు ఎర్రగా పనిచేసి పురుగులు ఆకర్షించబడి మృతి చెందుతాయి అన్నారు. మిరపలో వేరు కుళ్ళు నివారణకు తెగుళ్ల ఆశించినప్పుడు మొక్కలు వడలిపోయి, ఎండిపోయి, పూత పిందె ఆకులు రాలిపోతాయన్నారు. నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని మొక్కల మొదలు దగ్గర పోయాలన్నారు. సమగ్ర నివారణ చర్యలో భాగంగా 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండి, 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి కలిపి వృద్ధి చేసుకొని మిరప సాళ్లలో వేసుకోవాలన్నారు. వైరస్ తెగుళ్ల నివారణకు గట్ల మీద, తోటలలో కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. పొలంలో ఆయిల్ లేదా గ్రీజ్ పూసిన పసుపు అట్టలను ఉంచి తెల్ల దోమ ఉధృతిని తగ్గించుకోవచ్చు అన్నారు. పెను బంక నివారణకు ఎకరాకు 300 గ్రాముల ఎసిపేట్ లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.25 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. పిల్ల దోమ నివారణకు 500మి. లి వేప నూనె, ట్రైజోపాస్ 250 మి. లి అసిటామిప్రిడ్, ధయోమిథాకసం మందులను మార్చి మార్చి 7,10 రోజుల వ్యవధిలో పిచికారి చేసుకుంటే ఫలితం ఉంటుందన్నారు. తామర పురుగుల నివారణకు ఎకరానికి పిప్రో నిల్ 400మి. లి, స్పైనో సాడ్ 50మి. లి, డైఫన్ తుర్యాన్ 300 గ్రాములు, క్లోరోఫిన్పైర్ 400 మి. లి లను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు. రైతులు ఈ సూచనలు పాటించి పంటలను రక్షి ంచుకుంటే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శరత్, విస్తరణ శాస్త్రవేత్త బి. శివ, ఏడి లాల్ చాంద్, ఇల్లందు టేకులపల్లి ఏవోలు సతీష్, అన్నపూర్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

టేకులపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :





టేకులపల్లి మండల పరిధిలోని బోడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసలను పరిశీలించారు. స్టేషన్లో నమోదైన కేసు విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, పలు సూచనలు చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

## - తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు

ఇల్లందు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :



లైన్ బండ్ల లారీ డ్రైవర్ల వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి మోహన్ రావు అన్నారు. గురువారం ఇల్లందు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో డీ బ్లాక్ లారీ యాజమాన్యానికి డిమాండ్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా లారీ డ్రైవర్లకు వేతనాలు పెంచాలన్నారు. డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె శ్వరరావు, రాజు, రేసు అంజయ్య, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

## - సిపిఐ రాష్ట్ర నాయకులు మిరియాల రంగ

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :




సిపిఐ శతాబ్ది ఉత్స వాల ముగింపు సభను జయప్రదం చేసేందుకు ప్రతి సిపిఐ కార్యకర్త గడపగడపకు సిపిఐ నినాదంతో సభను జయప్రదం చేసేలా ప్రజలను కార్యకర్తలను సభలో పాల్గొనే విధంగా చూడాలని సిపిఐ రాష్ట్ర నాయకులు, కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య అన్నారు. గురువారం విట్టల్ రావు భవనం నందు మంచాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఇల్లందు మండల పట్టణ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు మిరియాల రంగయ్య, కె. సారయ్య మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్స వాల ముగింపు సభకు నియోజవర్గంలోని ప్రతి మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలించేందుకు వాహనాలను సమకూర్చుకునేందుకు నాయకత్వం దృష్టి సారించాలన్నారు. 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు దేశంలోని నలుమూలల నుండే కాకుండా ప్రపంచంలోని 40 దేశాల నుండి ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. నియోజవర్గంలో ప్రజలందరికీ తెలిసేలా సిపిఐ శతాబ్ది ఉత్స వాల వాల్ రైటింగ్స్ రాయించాలని తెలిపారు. సిపిఐ సానుభూతిపరుల నుండి నిధులు సమీకరణ చేసి డిసెంబర్ 26న జరిగే ముగింపు సభకు ఇల్లందు నియోజకవర్గ నుండి సిపిఐ కార్యకర్తలు, ప్రజలను 30 వేలకు పైగా తరలించాలన్నారు. నియోజవర్గంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని ఉత్తేజపరుస్తూ సభకు తరలి వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, ఇల్లందు మండల పట్టణ కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ , బాస శీను, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు గుగులోత్ కృష్ణ, బొల్లి కొమరయ్య, కుమ్మరి రవీందర్, బసి పాక రవి, చాట్ల గణపతి, తాండ్రలక్ష్మీ ్మనారాయణ, వలి, రాందాస్ తదితరులు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# టేకులపల్లి లో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు పర్యటన:

టేకులపల్లి,అక్టోబర్ 23, ప్రభాతవార్త:



కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం టేకులపల్లి మండలంలోని వెంకటయ్య తండా గ్రామం లో క్షేత్ర సందర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.భరత్ సేద్య విభాగం శాస్త్రవేత్త ప్రోగ్రాము కోఆర్డినేటర్, డాక్టర్ ఎం.శరత్,విస్తరణ శాస్త్రవేత్త,బి. శివ, ఉద్యాన శాస్త్రవేత్త,ఇల్లందు డివిజనల్ ఏడి లాల్ చంద్, టేకులపల్లి ఏవో అన్నపూర్ణ, ఏఈఓ విశాలచౌహాన్ 15 మంది రైతులు పాల్గొనడం జరిగినది. డాక్టర్ భరత్ రైతులకు ప్రస్తుతం పంటల్లో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిస్కారం మార్గాల గురించి వివరిస్తూ పత్తిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో పత్తిలో గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు 1 మిలీ. ప్రోఫినోపాస్ లేదా 1.5 గ్రాముల దియోడికార్చ్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే, ఎకరానికి 5 6 లింగాకర్షణ బుట్టలు అమరిస్తే పురుగు ఉధృతిని తగ్గించవచ్చు. అలాగే, పత్తిలో కాయకుళ్ల లక్షణాలు గమనిస్తే వర్షాలు తగ్గాక 0.2 గ్రాముల ప్లాంటమైసిన్ + 8 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. కందిలో చివర్లు త్రుంచుకోవటం చేసుకుంటే కనుక మొక్క క్రింది నుంచి ఎక్కువ సంఖ్యలో కొమ్మలు రావటం దీని ద్వారా ఎక్కువ కాత పూత వచ్చి దిగుబడి పెరగటానికి ఆస్కారం ఉంటుంది అని తెలిపారు. బి శివ, ఉద్యాన శాస్త్రవేత్త మాట్లాడుతూ కాకరలో పండు ఈగ నివారణకు పరిస్కారం మార్గాల గురించి వివరిస్తూ పండు ఈగ పూత దశలో గుడ్డు పెడుతుంది. ఇది పూత, పిందెలోకి చేరి కాయలు తిని నష్ట పరుస్తుంది. కాయలు వంకర తిరిగి చిన్నవిగా అవుతాయి. పూత, పిందె దశలో మలాథియాన్ 600 మి.లీ ఎకరాకు పిచికారి చేసుకోవాలి. 10 మిలీ మలాథియాన్ + 100 గ్రా చక్కెర లీటరు నీటికి కలిపీన (ద్రావణాన్ని ప్లాస్టిక్ పళ్ళాలలోపోసి పొలంలో అక్కడక్కడా పెట్టాలి. ఇది విషపు ఎరగా పనిచేసి పురుగులు ఆకర్షించబడి చనిపోతాయి. మిరపలో వేరుకుళ్ల నివారణకు ఈ తెగుళ్ళు ఆశించినపుడు మొక్కలు వడలిపోయి, ఎండీపోయి, పూత, పిందె, అకులు రాలిపోతాయి. నివారణ 3 లీటరు నీటికి గ్రా కాపర్ అక్సిక్లోరైడ్ కలిపిన ద్రావణాన్ని మొళక్కల మొదళ్ళ దగ్గరపోయాలి. సమగ్ర నివారణ చర్యలో భాగంగా 90 కిలోల పశువుల ఎరువు, 10 కిలోల వేప పిండీ, 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి కలిపి వృద్ధి చేసుకొని మిరప సాళ్ళలో వేసుకోవాలి. వైరస్ తెగుళ్ల నివారణకు గట్ల మీద, తోటలలో కలుపు మొక్కలు లేకుండా శుర్బ్య చేసుకోవాలి. వైరస్‌కు మందు లేదు కనుక వాటి వ్యాప్తికి దోహదపడే రసం పీల్చు పురుగులను నిర్మూలించి వైరస్‌ను సమర్ధవంతంగా తగ్గించుకోవచ్చు. పోలంలో అక్కడక్కడ అయిల్ లేదా గ్రిజ్ పూసిన పసుపు రంగు అట్టలను ఉంచితే తెల్లదోమ ఉధృతిని తెలుసుకోవడంతో పాటు కొంతవరకు తగ్గించుకోవచ్చు పేనుబంక నివారణకు ఎసిపేట్ 300 గా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మీ.లి. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. తెల్లదోమ నివారణకు ఎకరానికి 500 మీ.లి చేపనూనె మరియు ట్రైజోపాస్ 250 మీ.లీ లేదా అస్ట్రమిప్రిడ్ లేదా థయోమిధాక్సం మందులను మార్చి మార్చి 710 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి. తామర పురుగుల నివారణకు ఎకరానికి ఫిప్రోనిల్ 400 మీ.లీ లేదా స్పైనోసాడ్ 50 మి.లీ. లేదా డైఫెన్త్యురాన్ 300 గా లేదా క్లోరోఫిన్‌ఫైర్ 400 మీ.లీ 200 లీటర్త నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు.



# పేదల పక్షాన సిపిఐ నిరంతర ఉద్యమాలు

### ఖమ్మంలో డిసెంబర్ 26న శతజయంతి ముగింపు సభ

### నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పిలుపు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

పేదల పక్షాన భారత కమ్యునిష్టు పార్టీ నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సలీం మాట్లాడుతూ భారతదేశంలో



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో డిసెంబర్ 26న జరుగు సిపిఐ శతవసంతాల ముగింపు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనేక కష్టనష్టాలకు ల్కోనె తట్టుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పేదలు



ఉన్నంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉండి డిసెంబర్ 26 న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని అన్నారు. ముగింపు బహిరంగ సభ విజయవంతానికి ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త సైనికుడిలా పనిచేసి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నెన రామకృష్ణ, వగ్గెల అర్జున్‌రావు, నూకవరపు విజయ్‌కాంత్, ముక్కంటి, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, షేక్ రిజ్వానా, దిల్షాద్, మేరీ నిర్మల, సూర్య కుమారి పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

చెతన్యం 2025 డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం అశ్వారావుపేట పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ 2కె రన్ కార్యక్రమాన్ని సిఐ నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నివారణ, వాటి వలన కలిగే నష్టాలు, డ్రగ్స్ సేవించినా, రవాణా చేసిన ప్రభుత్వం చేపట్టే చట్ట రీత్యా చర్యలపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు పట్టణ వాసులు, నాయకుల సహకారంతో ఈ 2కె రన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యయాతి రాజు, అఖిల, రామ్మూర్తి, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, ఇతర సిబ్బంది, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మెను మరింత ఉధృతం చేస్తాం

### సిఐటియూ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ

*ఇల్లందు, అక్టోబర్ 23 ప్రభాత వార్త :*

హాస్టల్ డైలీ వెజ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియూ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. గురువారం మండల పరిధిలోని రోంపేడు హాస్టల్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గత 42 రోజులుగా ఎటిడబ్ల్యు పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వర్కర్లు, ఔట్సోర్సింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం హాస్టల్ డైలీ వెజ్ కార్మికులకు గల రూ,26,700 ల వేతనాన్ని రూ, 11700 కు తగ్గించారన్నారు. పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, టైం స్కేల్ అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు రూ, 15600 లు వేతనం ఇవ్వాలని, 10 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈసం వెంకటమ్మ, తాళ్లూరి కృష్ణ, హాస్టల్ డైలీ వెజ్ వ పాల్గొన్నారు.

## పేటలో ప్రభాస్ జన్మదిన వేడుకలు

## ఘనంగా రక్తదాన శిబిరం

*అశ్వరావుపేట రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రం అశ్వరావుపేటలో సినీ నటుడు ప్రభాస్ జన్మదిన వేడుకలను గురువారం ప్రభాస్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభాస్ జన్మదిన అన్ని పురస్కరించుకొని అశ్వరావుపేట ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్, వికాస్ తరంగణి అశ్వరావుపేట శాఖ వారి సహకారంతో .వి కే డి వి ఎస్ జూనియర్ కాలేజ్ అండ్ డిగ్రీ కాలేజ్ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ప్రభాస్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస్ తరంగిణి అధ్యక్షులు వేలూరు సుబ్రహ్మణ్యం, కాలేజీ ప్రిన్సిపాల్ శేషుబాబు, ఆశ్రమం మెడికల్ కాలేజ్ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి శివ, ఆశ్రమం టిఆర్ఓ మహేష్ పాల్గొన్నారు.



# హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి

*ఇల్లందు అర్బన్ , అక్టోబర్ 23 ప్రభాతవార్త :*

అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని గిఫ్టు అనుబంధ తెలంగాణ హమాలీ, అమిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలారంలో ఏర్పాటు చేసిన హమాలి యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మాలి కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం హామీల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. నిత్యం బరువులు మోస్తుండడంతో కార్మికులు నడుం నొప్పి, మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ అవస్థలు పడుతున్నారన్నారు. వేతనాలు చాలి చాలకపోవడంతో కుటుంబ పోషణ భారం కష్టతరంగా మరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇన్సూరెన్స్ సౌకర్యం, గుర్తింపు కార్డులు, నెలకు రూ 6000 పెన్షన్, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి వీరన్న, నాయకులు వెంకన్న, కొప్పుల శ్రీనివాస్, వినోద్, నగేష్, రవి, బిక్షం తదితరులు పాల్గొన్నారు



# అశ్వారావుపేట వార్త

## సబ్సిడీ యంత్రాల కొరకై దరఖాస్తు చేసుకోండి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 2025!!26 సంవత్సరానికి గాను సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పనిముట్లు అందజేస్తుందని మండల వ్యవసాయ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సన్నకారు, చిన్నకారు రైతులు 5ఎకరాల లోపు ఉన్న రైతులకు 50శాతం సబ్సిడీతో, 5ఎకరాల పైబడి ఉన్న రైతులకు 40శాతం సబ్సిడీతో బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్‌లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, డిస్క్ హారోస్, కల్టివేటర్ తదితర పరికరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రాలు తదితర వివరాలతో అశ్వారావుపేట రైతువేదికలో సంబంధిత ఎఇఓకి అందజేయాలని సూచించారు. కావున మండలంలోని రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆదివాసి రైతులకు న్యాయం చేయండి

### 27 నా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు

### తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొగ్గల రామస్వామి

*ఇల్లందు రూరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలని తుడిదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొగ్గల రామస్వామి అన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏజెన్సీ ప్రాంతం వాసులైన ఆదివాసి రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి భూ సమస్యల పరిష్కారం, హక్కుల కోసం తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అలసిపోయారన్నారు. బాధలు, కష్టాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఆదివాసి రైతులందరం కలిసి జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా చౌక్ లో ఈనెల 27న రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నామన్నారు. శాంతియుత వాతావరణంలో రిలే నిరాహార దీక్షలు చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి ఫీజు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. దీక్షకు భూ సమస్యల సాధన కమిటీ, ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జార కృష్ణ, తుడుం దెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షం గౌడ్ ను పరామర్శించిన వాకర్స్

*తొర్రూరు అక్టోబర్ 23 ప్రభాతవా*

తొర్రూరు పట్టణానికి చెందిన వాకర్స్ సభ్యుడు తాళ్లపల్లి బిక్షం గౌడ్ తల్లి తాళ్ల పెల్లి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.యతి రాజారావు పార్కు ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ బృందం శుక్రవారం కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. పరామర్శించిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, కోశాధికారి మాదాసు రాములు, ఉపాధ్యక్షులు కిన్నెర యాకయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ పెరుమాండ్ల రవి గౌడ్,గౌరవ సలహాదారులు రాయిశెటి వెంకన్న, బోడ బాలాజీ నాయక్, మోడం సోమ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చదువు భారం కాదు..భవిష్యత్తుకు భరోసా



## క్రమ శిక్షణతో నేర్చుకోవలసిన విద్య నేడు శిక్షగా భావిస్తున్న తరుణం.

**పిల్లలకు ఇవ్వాల్సిన సంపద మంచి చదువు..**

*ఏన్కూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :*

చదువు అనేది వ్యక్తి జీవితాన్ని..వ్యక్తిత్వాన్ని మార్చే అత్యంత ప్రభావశీలమైన సాధ నం. సమకాలీన పరిస్థితుల్లో..విద్యార్థులు చదువును భారంగా భావిస్తున్నా రు.అలా భావించడానికి అనేక కారణాలు ఉన్నాయి.మార్కుల పోటీ..ర్యాంకుల ఒత్తి డి..సామాజిక.. కుటుంబం ఒత్తిళ్లు.. ప్రస్తుత విద్యావిధానం వీటిలో కొన్ని..కానీ చదువు అసలు ఉద్దేశం ఇది కాదు.చదువు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే అ త్యంత శక్తివంతమైన మార్గం.నిన్ను ఉన్నత స్థితి నుంచి..ఉన్నత స్థితికి మార్చగలిగే ఒకే గొప్ప సాధనం..పేదరికాన్ని సమాజంలో అసమానతలను తగ్గించగలిగే ఆయు ధం..అలాంటి విద్యా భారం కాకుండా ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించే దిక్సూచి గా మార్చాలంటే వ్యవస్థలో కొన్ని మార్పులు రావాలి.

## చదువు భారం కావడానికి ప్రధాన కారణాలు :అధిక ఒత్తిడి

విద్యార్థులపై తల్లిదండ్రులు.. సమాజం..మరియు స్కూళ్లు అధికంగా ఒత్తిడి పెడుతున్నారు.ప్రతిభను అభివృద్ధి చేయడానికి మద్దతు ఇవ్వాల్సి న వారు.. మార్కులు..ర్యాంకుల కోసం విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు.ఇ ది విద్యార్థులలో చదువు పట్ల అనాసక్తిని భయాన్ని పెంచుతుంది. విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కుల రూపంలో మా త్రమే కొనవడం వల్ల వారిలో సహజమైన ప్రతిభను నైపుణ్యాన్ని నేర్పును అవగాహ న చేసుకునే అవకాశం తగ్గిపోతుంది.

ప్రయోగాత్మకత లోపం : మన విద్య విధానం బోధన పద్ధతులు ఇంకా పాత పద్ధతి లోనే ఉన్నాయి.విద్యార్థులు గ్రహించేందుకు అర్థం చేసుకునేందుకు సులభంగా ఉం డే విధముగా ప్రయోగాత్మక విద్యను అందించడంలో లోపం ఉంది.బట్టి చదువులు.. విద్యార్థిని ఒత్తిడిలో నడుస్తున్నారు.కాన్సెప్ట్ అర్థం కాక చదువంటే భయంగా మారే పరిస్థితి వచ్చింది.

విద్య అంటే కేవలం పుస్తకాల పరిధిలోనే కాదు..ఇది జీవిత నైపుణ్యాలను..మానసిక స్థైర్యాన్ని..సామాజిక అవగాహనను కూడా అందించాలి. మంచి విద్య వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు ల భిస్తాయి.చదువు పూర్తయిన తర్వాత స్థిరమైన ఆదాయం పొందే అవకాశం పెరుగు తుంది.సమాజంలో గౌరవ హోదా లభిస్తాయి. .జీవిత ములో ఎదురయ్యే సమస్యలను..ఎదుర్కొనే ధైర్యం వస్తుంది. . మంచి విద్య ద్వారా వ్యక్తి తన జీవితాన్ని స్వతంత్ర ముగా నిర్ణయించుకొనే సామర్థ్యాన్ని పొందగలడు. భావ వ్యక్తీకరణ పెరుగుతుంది.. మంచి ఏదో..చెడు ఏదో..నిర్ణయించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలపై ఒత్తిడిని తగ్గించి.. వారి అభిరుచులను ప్రోత్స హించేలా తల్లిదండ్రులు మారాలి..వారికి ఎందులో ఇష్టం ఉందో తెలుసుకొని ఆ దిశ గా ప్రోత్సహించాలి. విద్యార్థులు చదువుతోపాటు కళలలో..క్రీడలలో.. నై పుణ్యాలను పెంపొందించుకునేలా అవకాశాలు ఇవ్వాలి. చివరికి తల్లిదండ్రులు అంచనాలు అందుకోలేక పిల్లలు తీవ్ర మైన నిర్ణయాలు తీసుకుని కన్నవారికి..ఆత్మీయులకు తీవ్రమైన శోకాన్ని మిగులు స్తున్నారు.

సమాజంలో గౌరవం..హోదా..విలువలు..సంస్కారం వంటివి మంచి నాణ్యమైన చదువుతోనే సాధ్యమవు తుంది అనేది అక్షర సత్యం..చదువు జ్ఞానంతో పాటు గమ్యాన్ని చేర్చే మార్గం విద్యార్థులు ఆనందంగా నేర్చుకోవడానికి ఒక అనువైన పర్యావరణాన్ని కల్పించాలి. చదువు ను భయపడే అంశంగా కాకుండా..ఆస క్తిగా నేర్చుకునే అంశంగా మార్చినప్పుడు.. అది నిజమైన అభివృద్ధికి దారి తీస్తుంది. పరీక్షలలో ప్రతికూల ఫలితాలు వచ్చిన పిల్లలకు తల్లిదండ్రులు.. సమాజం.. విద్యాలయాలు మద్దతుగా నిలవాలి అప్పుడే వారిలో ఒత్తిడి తగ్గి సరియైన దారిలో నడిచే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సి న అసలైన సంపద విలువలతో కూడిన విద్య సం స్కారంతో కూడిన చదువు మాత్రమే అదే వారి పిల్లలను ఉన్నత శిఖరాల వైపు మళ్ళిస్తుంది..

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

*కామేపల్లి,అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

పవిత్ర కార్తీకమాసంలో వివాహాది శుభ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గోవింద్రాల బంజర గ్రామానికి చెందిన ఆడెపు బిక్షపతి నాగమణి దంపతుల కూతురు పుష్పాలంకరణ వేడుకతో పాటు కుమారుడు పంచ కట్టు ఫంక్షన్,కామేపల్లికి చెందిన షేక్ పాషా రెహనా దంపతుల కూతురు చి.రిమిష, కుమారుడుచి.యాసిన్ ల హాఖీక వేడుఖమ్మం రూరల్ మండలం గూడూరుపా డు గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కుర్రి లింగయ్య ఉప్పమ్మల మనవరాలు చి.లోహితకు పుష్పాలంకరణ వేడుక, మనవడు చి.మనోజ్ కు పంచ కట్టు వేడుక,గార్ల మండలం బుద్ధారం గ్రామానికి చెందిన భయ్యు భరత్ సరిత దంపతు కూతురు చి.త్రిదర ఓణీల ఫంక్షన్ కుమారుడు చి.భాను ప్రకాష్ యాదవ్ పంచ కట్టు వేడుకల కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ



కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని చిరంజీవు లను అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. గొర్రెల పెంపకం దారుల సమస్యలను ప్రస్తావించగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకు అతీ తంగా యాదవులు పోటీ చేసిన చోట తప్పకుండా యా దవులు వేసి గెలిపించుకోవాలని,తద నంతరం యాదవుల సమస్యలపై జిల్లా మంత్రి ద్వారా రాష్ట్రం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం ఉందని,పాడి పశువుల లాగా ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమా దవశాత్తు మరణించిన గొర్రెల పెంపకం దారులకు నేత కార్మికులకు గీత కార్మికుల కు మత్స్య కార్మికులకు ఇస్తున్న విధంగా ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని, మేని ఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రెండు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, ఎన్సిడిసి స్కీమును పునరుద్ధరించాలన్న యాదవుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతోటి అచ్చుయ్య,ముత్త బోయిన రామ్మూర్తి,మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మీ నారాయణ, ఎస్సీ సెల్ అధ్య క్షులు కవిరాజు,మైనార్టీ అధ్యక్షులు ఇమా మ్, మంద రాములు,బాబు సింగ్, బిచ్చు,నరేష్ వెంకట్ రాములు, షేక్ సైదాబీ, జిక్కుల అప్పారావు, పాటిబండ్ల ప్రసాద్, కేశగాని శ్రీను, పాపియ్య,జల్లి రాములు, మంచాల వెంకన్న,రామదాసు, నరసింహారావు,అర్జున్ తదితరులు పా ల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్



*కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర లో ఆడెపు వారి ఓణీల ఫంక్షన్ కు హాజరై బిక్షపతి నాగమణి ల కుమార్తె హర్షిత, కుమరుడు మహాదేవన్ లను ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి గు రువారం ఆశీర్వదించారు.

## తారను ఆశీర్వదించిన నాయకులు

*కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన మిషన్ భగీరథ ఫిట్టర్ చల్లా లక్ష్మయ్య కోటమ్మ దంపతుల కుమార్తె చల్లా తార, కుమారుడు మోహన్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎల్లమద్ది రమేష్ ఆశీర్వదించారు.ముచ్చర్ల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన తార పుష్పాలంకరణ వేడు క,మోహన్ పంచ కట్టు వేడుకకు వారు హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ లైన్మెన్ లు,సిబ్బంది, గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది,రాజ కీయ పక్షాల నాయకులు తదితరులు పాల్గొని తార,మోహన్ ను ఆశీర్వదించ డం జరిగింది.




## కారేపల్లిలో ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు



*కారేపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రమైనకారేపల్లి గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్ లో గురువారం అయ్యప్ప దీక్షాదారులు పీఠం ఏర్పాటు చేసి మండల దీక్షను ప్రారంభించారు. 27 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి పీఠం వద్ద పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగసాయి గురు స్వాములు గుగులోత్ రాందాస్, కేతిమాల శీను,సంగు సాయి, పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి పీఠానికి వంట సామాగ్రి వితర కారేపల్లి గంగమ్మ తల్లి ఆలయసమీపంలోని కమ్యూనిటీ హాల్లో కారేపల్లి అయ్యప్ప భక్త బృందం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పీఠం లో స్వాములకు నిత్య అన్నదానానికి అవసరమైన వంట సామాగ్రిని దాతలు గురువారం వితరణ చేశారు దాతలు అప్పల శేఖర్ లక్ష్మి, కొరుప్రోలు శ్రీ రామారావుసునంద, మొరిశెట్టి శంకర్ నారాయణ, సంద్రు సుధీర్, చిక్క శ్రీనివాస్ త్రివేణి, ఖమ్మం శ్రీ సాయి బాలాజీ మెడికల్, సాయి లక్ష్మి మెడికల్స్, మహేశ్వర మెడికల్స్, ఇల్లందు యతేంద్రనాథ్ నీలిమ లు స్టవ్, డెకిషలు ఇతర వంటకు అవసరమైన సామాన్లు అందించారు. కారేపల్లి హాతి ఎలక్ట్రికల్స్ ముఖిమ్ అబ్దుల్, ఓరుగంటి రాజు లు 10 కుర్చీలను వితరణ చేశారు.

## ముచ్చర్ల చెక్ పోస్ట్ లో పత్తి తేమ మిషన్ ఏర్పాటు

*కారేపల్లి: అక్టోబర్ 23 ప్రభాతవార్త*




ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధిలోని ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద పత్తి తేమ శాతం కొలుచు మిషన్ ఏర్పాటు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పత్తి రైతుల సౌకర్యార్థం ముచ్చర్ల చెక్ పోస్ట్ నందు ఏర్పాటు చేసిన మార్చర్ మీటర్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ లో పత్తి అమ్మటానికి వెళ్ళు రైతులు పత్తి తేమ శాతంను ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేసుకోవచ్చన్నారు. తేమ శాతం వచ్చిన తర్వాతనే సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

## కేజీబీవీని సందర్శించిన తహసిల్దార్

*కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



పాత లింగాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం సందర్శించారు. స్టాక్ రిజిస్టర్లను పర్యవేక్షిం చారు. విద్యాల యం పరిసరాల పరిశుభ్ర తను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి మెనూ అమలును పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో ఆ విద్యాల యం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి, పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

*కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*



పింజరమడుగు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య,పశు సమర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షి ంచారు. పాడి రైతులకు గాలికుంటు టీకాల ప్రాధాన్యత ను వివరించారు. జిల్లా పశు వ్యాధి నిర్ధారణ అధికారి డాక్టర్ అరుణ వారి బృందం గేదెలు,ఆవుల నుండి ముంద స్తుగా రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.నాగులు, ట్రైనీ డాక్టర్లు,సిబ్బంది రాంబాబు, శిరీష, వంశి, జానీ, ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## 5 లక్షలుసీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త :**

నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఐదున్నర లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు గురువారం అందజేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు తల్లాడ ఏం సూర్ మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల 49,000 రూపాయలు విలువ గల చెక్కులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉన్నటువంటి వారు వివిధ రకాల వ్యాధులతో హాస్పిటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ పాలనలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రజా ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరంతా దీవించాలనిఎమ్మెల్యే దంపతులు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాటన్ దొరట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కమల్ భాష, పింగళి శామ్యూల్, కదా పార్టీ నాయకులు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన సింగరేణి కార్మికుడు...

### - ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘన సన్మానం..



**సత్తుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

ఈ నెల 25న నాగపూర్ లో జరిగిన కోల్ ఇండియా పోటీలు లో సింగరేణి సంస్థజెవిఆర్ ఓసి లో అసిస్టెంట్ చైన్ మెన్ గా పనిచేస్తున్న ఏం రామకృష్ణ పోటీల్లో పాల్గొని బంగారుపతకం సాధించి విజేతగా నిలిచాడు. గురువారం జె వి ఆర్ ఓసీ పి ఓ ప్రహ్లాద్,మేనేజర్ రాజేశ్వరరావు,ఆపరేషన్స్ మేనేజర్ కళ్యాణ్,సత్తుపల్లి ఏఐటీయుసి కార్యదర్శి సుధాకర్,ఆధ్వర్యం లో ఓసీ ఆవరణలో బంగారు పతకం సాధించిన రామకృష్ణ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్నరోజుల్లో కూడా ఇలాంటి పథకాలు సాధిస్తూ సింగరేణి సంస్థ పేరు ప్రతిష్ఠను కాపాడాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయుసి నాయకులు దార బీమయ్య, సూర్యప్రకాష్ , ఐ ఎన్ టీ యు సి పిట్ కార్యదర్శి రామారావు, వెల్ఫేర్ అధికారి దేవదాసు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వేమన శతక పుస్తక పంపిణీ ప్రారంభించిన డాక్టర్ దయానంద్..



**సత్తుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేసారు. సత్తుపల్లి లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ ఆషా సంస్థ ఆధ్వర్యంలో రెండు వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించినట్లు తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాలకు ఈ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు వంద పద్యాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. గార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు మాట్లాడుతూ మాతృభాష అభివృద్ధికి వేమన పద్యాలు ఎంతగానోఉపాయోగపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం...

### - ప్రయాణికులకు ఆత్మీయ స్వాగతం..

### - డిపో మేనేజర్ సునీత..



**సత్తుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

ప్రయాణికులకు ఆత్మీయ స్వాగతం అనే వినూత్న నూతన కార్యక్రమానికి ఆర్టిసి శ్రీకారం చుట్టింది. గురువారం సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత ఆధ్వర్యంలో బస్సులోని ప్రయాణికులందరికీ కండక్టర్, డ్రైవర్, ఆత్మీయ స్వాగతం పలికారు. ఆర్టీసీ ఎండి సూచన మేరకు ప్రతి బస్సు ప్రయాణానికి ముందు కండక్టర్ లేదా డ్రైవర్ ప్రయాణికులను ఉద్దేశించి ప్రయాణికులందరికీ స్వాగతం అంటూ ఆత్మీయంగా పలకరించి బస్సు ఎక్కడినుండి ఎక్కడకు ప్రయాణిస్తుందో తెలుపుతూ ఎంత సమయం పడుతుందో వివరిస్తూ ఆర్టీసీని ఆదరించి ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సుఖవంతమైన ప్రయాణానికి ఆర్టీసీని ఆదరించాలని ప్రయాణికులను సిబ్బంది కోరతారు. అదేవిధంగా క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ తీసుకుంది అని సౌకర్యవంతమైన ప్రయాణం కొరకు ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేయాలని బస్సులో ఉన్న ప్రయాణికులు అందరినీ కండక్టర్ ఆత్మీయంగా పలకరిస్తూ వివరించటం జరిగింది. బస్సు ఎక్కడి నుండి ఎక్కడికి ప్రయాణిస్తుంది ప్రయాణానికి అయ్యే సమయము గమ్యస్థానానికి క్షేమంగా చేర్చగలం అనే విషయాలను ప్రయాణికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ శాఖఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం...



**సత్తుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో, శరత్ మాక్స్ మిషన్ ఐ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో సత్తుపల్లి అటవీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతంగా గురువారం ముగిసింది. ఈ శిబిరంలో దృష్టి పరీక్ష, ముత్యబిందు గుర్తింపు, డయాబెటిక్ రెటినోపతి స్క్రీనింగ్, ఇతర నేత్ర సంబంధిత వైద్య పరీక్షలను శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ నిపుణులచే ఉచితంగానిర్వహించబడ్డాయి. ఈ శిబిరంలో అటవీ సిబ్బంది వన సంరక్షణ సంఘం (వి ఎస్ ఎస్) సభ్యులు తమ కంటి ఆరోగ్యంపై అవగాహన సాధించడంతో పాటు వైద్య పరీక్షల ద్వారా ప్రయోజనం పొందారని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ అన్నారు. అటవీ సిబ్బంది ఆరోగ్యం మన అటవీ సంరక్షణకు బలమైన పునాది, కంటి ఆరోగ్యం మన దృష్టిని, మన సేవను స్పష్టంగా ఉంచుతుంది అని జిల్లా అటవీ అధికారి అన్నారు. ప్రతి సిబ్బంది ఆరోగ్యవంతంగా ఉండడం ద్వారానే ప్రకృతి పరిరక్షణ మరింత ప్రభావవంతమవుతుంది అని సిద్ధార్థ విక్రమ్ సింగ్ అన్నారు. కంటి వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్, వైద్య బృందానికి, సత్తుపల్లి ఫారెస్ట్ డివిజన్ సిబ్బంది వీఎస్ఎస్ సభ్యులకు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ మంజుల, రేంజర్ స్నేహలత, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది వి ఎస్ ఎస్ సభ్యులు హాజరైన వారిలో ఉన్నారు.




## సిపిఐ పార్టీ 100 సంవత్సరా ముగింపు సభను జయప్రదం చేయండి..

### - డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ..

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి..

**సత్తుపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త:**



సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు డిసెంబర్ 26వ తేదీ లక్షలాదిమందితో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ సత్తుపల్లి నియోజకవర్గ మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం సత్తుపల్లి లోనే చాకలి ఐలమ్మ భవనం నందు గురువారం జరిగింది .దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ సింగ్ నరసింహారావు మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలకు పోరాటాలకు ఈ దేశంలో నాయకత్వం వహిస్తూ పీడిత ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీని పెసావర్ కుట్ర కేసు కాన్పూర్ కేసులు పెట్టి అనేక సందర్భాల్లో నిషేధం విధించబడిందని అయినా ఈ దేశంలో పీడిత ప్రజల కోసం అనేక మంది యోధులు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రాణాలకు తెగించి పోరాడారని వారన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ప్రపంచానికి ఆదర్శమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దున్నేవాడికి భూమి కావాలని సాగిన మహత్తర విరోచిత పోరాటం బెంగాల్లో పోరాటం కేరళలో పోయన్నార్ పోరాటం ఎట్లా చెప్పుకుంటూ పోతే దేశంలో అనేక ఉద్యమాలకు పోరాటాలకు నాయకత్వం వహించి రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు కష్టజీవులు పీడిత ప్రజలు విద్యార్థులు మహిళలు యువకులు పక్షాన నిరంతరం నికరంగా పోరాడుతూ దేశంలోనే 100 సంవత్సరాలు గలిగిన ఏకైక కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు. అట్టి పార్టీ 100 వసంతాలను పూర్తి చేసుకొని సందర్భంగా ఖమ్మంలో లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు 43 దేశాల ప్రతినిధులుహాజరవుతున్నారని కమ్యూనిస్టు పార్టీ పోరాట ఘట్టాలను త్యాగాల చరిత్రను నేటి తరానికి తెలియజెప్పే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ రూపంలో మతోన్మాద ప్రమాదం ముంచుకొస్తుందని ఈ దేశ ప్రజలను కాపాడాలంటే కమ్యూనిజమే శరణ్యమని కమ్యూనిస్టు పార్టీ బలపడితేనే వారిని ఎదుర్కోవటం సాధ్యమవుతుందని దేశ ప్రజల గమనిస్తున్నారని కాబట్టి ప్రజలు కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సిపిఐ సత్తుపల్లి టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రంజాన్ బి వేంసూర్ మండల కార్యదర్శి ఇమ్మడి శెట్టి రామలక్ష్మి పెనుబల్లి మండల సహాయ కార్యదర్శి మధు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తెనపల్లి సుధాకర్ ధారా భీమయ్య కైతన్ వెంకటేశ్వర్లు ఉపేంద్ర చారి సత్తుపల్లి టౌన్ నాయకులు కోటేటి వెంకటేశ్వర్లు ఎస్.కె లాల్ మహమ్మద్ నరసింహారావు కిన్నెర మారయ్య దండు జగన్ నారాయణరావు నరసింహారావు పూచి సీత ఎస్.కె హమీద్ అజయ్ లోక వెంకటేశ్వరరావు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలి

## పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఇందిరమ ఇళ్ళ నిర్మాణాల పై సమీక్ష సమావేశంను నిర్వహించారు. పంచాయతీల వారీగా ఇందిరమ్మ ఇళ్ళ ప్రగతిని కార్యదర్శులు, గృహ నిర్మాణశాఖ అధికారులతో ఆయన సమీక్ష చేశారు. ఈ



సమావేశంలో ఎల్.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రం లోనే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పాలేరు నియోజకవర్గంలో ఆదర్శంగా నిర్మించే విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన చెప్పారు. బిల్లుల మంజూరు విషయంలో సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్ళ నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించిట్లు ఆయన చెప్పారు. ఇళ్ళ సమస్యల పై మంత్రి శ్రీనివాసరెడ్డి తో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఏ గ్రామంలో ఏ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు ఉన్నాయో, బిల్లుల విషయం తదితర సమస్యల పై క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలని ఆయన చెప్పారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల పట్ల నిరక్ష ్యం చేయవద్దని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్. శివ, హౌజింగ్ ఏఈ లింగా. పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్ కుమార్, రవి, ఇబ్రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

## కూసుమంచి ఎంఈవో బీవీ రామాచారి

## కస్తూర్బాగాంధీ పాఠశాల సందర్శనలో సిబ్బందికి పలు సూచనలు

*కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) :*

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కూసుమంచి ఎంఈవో బీవీ రామాచారి తెలిపారు. గురువారం కూసుమంచి మండలంలోని గంగబండతండా వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాల, భోజనశాల పరిశీలించారు. వంట సిబ్బంది పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎంఈవో మధ్యాహ్న భోజనం చేశారు. సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజితకుమారి, ఇతర సిబ్బంది ఉన్నారు.





# కళాకారుల హక్కుల సాధనకై ఉద్యమించండి

## ప్రజానాట్య మండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ పిలుపు

*నేలకొండపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

కళాకారుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ప్రజానాట్య మండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ పిలుపు నిచ్చారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 27వ తేదీన నేలకొండపల్లి లో ప్రజానాట్య మండలి మండల కమిటీ



ఆధ్వర్యంలో జరుగనున్న కళాకారుల మండల స్థాయి సదస్సు జయప్రదం కోరుతూ గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనం నందు కరప త్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం, భైరవునిపల్లి, చెరువు మాదారం, రాయగూడెం, అప్పలనరసింహపురం, మంగాపురం తండా, నాచేపల్లి, అనాసాగరం, తదితర గ్రామాలలో వారు కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి డివిజన్ ఉపాధ్యక్షులు డేగల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు, మండల ఇన్చార్జి కట్టేకోల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్య క్షులు కేవీ రామిరెడ్డి, గంజికుంట్ల వెంకటయ్య, నాయకులు దుగ్గి నరసిం హారావు, పెదపాక మల్లేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, గరికపాటి మధు, మంకెనపల్లి నరసింహారావు, గడిపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శివ సత్తులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలి:

## బహుజన పూజారుల రాష్ట్ర అధ్యక్షులు ధర్మసోత్ బాబురావు

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 23 (ప్రభాత వార్త)*

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అయిన శివ సత్తులను ప్రభుత్వం గుర్తించి,ఆదుకోవాలని బహుజన పూజారుల,శివసత్తుల సేవాసమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ధర్మసోత్ బాబురావు అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో శివసత్తుల రాష్ట్ర కో కన్వీనర్ కొత్తపల్లి సరిత అధ్యక్షతన గురువారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే బహుజన పూజారులు,గ్రామ పూజారులు,శివ సత్తులు,సాధువులు, ఘనసారులు, దేవడమ్మలు సనాతన హిందూ ధర్మాన్ని పాటిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.బహుజన పూజారులకి దేవుళ్ళు,దేవతలు ఆవహించి వారితో పూనకం వ్యాక్యాలు చెబుతూ భక్తుల కోరికలు తీర్చడం జరుగుతుందన్నారు.శివసత్తుల మూలాలని సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి నెలకి పది వేల రూపాయల జీవన భృతి,శివ సత్తుల బందు ప్రకటించి,జీఓ నెం 97 అమలు చేసి, జిఓ నెం 177 ప్రకారం దూప,దీప నైవేద్యాలు, జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా కొందరు శివసత్తులపై అసత్య ప్రచారాలు చేస్తూ,బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీమల కోటేశ్వరరావు,శివశక్తుల రాష్ట్ర మహిళా కన్వీనర్ కొత్తపల్లి సరిత, శివసత్తులు గుంతేటి రమాదేవి,మద్ది మల్లమ్మ,చింతలూరి లక్షి ్మ,వంగవీటి అనిత,కట్ల ఉమారాణి, తవడబోయిన ఉప్పమ్మ,రామనబోయిన ఉప్పమ్మ,కట్ల ఉమారాణి, గుండాల భద్రమ్మ,చింతలూరి గోపలక్షి ్మ,తదితరులు పాల్గొన్నారు.






# వ్యవసాయ కూలీలకు కూలీ భరోసా అమలు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు కే.వి రామిరెడ్డి డిమాండ్

*నేలకొండపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తున్నట్లుగానే భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు కూలీ భరోసా పథకం అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు కే.వి రామిరెడ్డి డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవన్ నందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



నేలకొండపల్లి మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కే.వి రామిరెడ్డి మాట్లాడుతూవ్యవసాయ రంగంలో కూలీలు లేకుండా ఏ పంటలు పండించలేరని అన్నారు. రెక్కల కష్టమే ఆస్తిగా కూలీ మీద జీవితం గడిపే గ్రామీణ పేదలకు, కుటుంబానికి రూ.20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయాలని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పనిలో కొత్త రేషన్ కార్డు కుటుంబాలకు, జాబు కార్డు ఇచ్చి పని చూపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, నాయకులు గంజికుంట్ల వెంకటయ్య, షేక్.మైహమాద్, గడిపూడి వెంకటేశ్వర్లు, గరికపాటి మధు, అంగడాల వెంకటప్పయ్య, కొలికి పొంగు వెంకటనర్సు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# 30న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి..

## వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రా శ్రీనివాస్

*కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) :*

వ్యవసాయ కార్మిక సంఘం కూసుమంచి మండలం కమిటీ సమావేశం పద్మారెడ్డి భవన్లో గురువారం జరిగింది ఈ సమావేశం తోటకూర రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం చూపిస్తున్న నిరక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ 30న జరిగే తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంక్షేమ పథకాల హామీ కొరకై జరిగే ఈ ధర్నాకూ మండల వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులు హాజరుకావాలని, అలాగే ప్రభుత్వం కూడా పింఛన్లను రూ.2000 నుండి 4000 వరకు పెంచి అమలు చేయాలని వికలాంగులకు నాలుగు వేల నుండి 6 వేల వరకు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, మహిళా పథకం కింద 2500 రూపాయలు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి మామిడాల ఉపేందర్, సాగర్ కాశిమల్ల సాగర్, కందుల బాబు, వద్యా రూప్లనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్

### మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**బూర్గంపహాడ్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలను సమీకరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు కూరగాయల సాగుతో పాటు బంతిపువ్వులు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి పలు రంగాలను ఒకే ఆవరణలో నిర్వహించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్‌గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రతి మండలంలో భాగంగా అమలు చేయాలన్న లక్ష్యంతో మొరంపల్లి బంజర గ్రామంలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్‌లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ధి చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయలు, పూలు సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయాన్ని పొందగలరని సూచించారు. మోడల్ ఫామ్‌లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈ పద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించవచ్చని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఏ ఈసీ రాజు, ఏపీఓ వెంకయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ విజయలక్ష్మి, ఐకెపి ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రటరీ భవాని, ఈసీ వెంకట్, టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో అవసరం... చాలా ప్రమాదం

### ఇక్కడ పొలిమేర రోడ్డు.. అక్కడ ఎర్రవాగుపై వంతెన



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 23** మండల పరిధిలోని పలు గ్రామాల్లో రహదారులు, వాగులు, వంకలపై వంతెనలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల రాకపోకలకు ఇవి తీవ్ర అంతరాయంగా మారాయి. వీటిలో కొన్నింటిని పరిశీలిస్తే, మండల కేంద్రంలోని జూలూరుపాడు, వెంగన్నపాలెం రెండు గ్రామాల మధ్యలో ఉన్న ప్రధాన పొలిమేర రోడ్డు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోక పోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు గతంలో పనిచేసిన వైరా మాజీ శాసనసభ్యులు లావిడియా రాములు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రత్యేక కృషితో 60 లక్షల వ్యయంతో కిలోమీటర్ మేర సిమెంటు రోడ్డు నిర్మించి పొలిమేర దారిని అభివృద్ధి చేశారు. ఈ రోడ్డు నిర్మాణం వలన రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా మారింది. అంతేగాక మండల కేంద్రానికి అర కిలోమీటరుకు పైగా దూరంగా ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయానికి రహదారి సమస్య కూడా తీరినట్లయింది. కానీ ఇంకా అర కిలోమీటర్ కు పైగా పొలిమేర రోడ్డును అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇందులో భాగంగానే ప్రస్తుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రోడ్డు అభివృద్ధి అవసరాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకున్నారు. సత్వర చర్యలు కింద 250 మీటర్లు సిమెంట్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి త్వరితగతన పూర్తి చేయడంతో పాటు మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డితో కలిసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రోడ్డును ప్రారంభించారు. పొలిమేర రోడ్డు అవసరాన్ని గుర్తించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం మిగిలిన 400 మీటర్ల రోడ్డుకు కూడా వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇందుకోసం రెండు గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇకపోతే మాచినేనిపేట, వాగొడ్డుతండా గ్రామాల మధ్యన ఉన్న ఎర్రవాగుపై వంతెన చాలా ప్రమాదకరంగా మారింది. గత పదేళ్ల క్రితం ఎర్రవాగుపై ప్రజల రాకపోకలకోసం లో లెవెల్ వంతెనను నిర్మించారు. భారీ వర్షాల కారణంగా ఎర్రవాగుకు వరద ఉధృతి పెరగడంతో, లో లెవెల్ వంతెన పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలోనే వారం రోజుల క్రితం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం వాగొడ్డు తండాకు ట్రాక్టర్ తో ఇసుకను రవాణా చేస్తుండగా వంతెన ఒక్కసారిగా బీటలు వారి కుంగింది. లోడుతో ఉన్న ట్రాక్టర్ ట్రాలీ ఇరుక్కుపోయింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహ రించడం, ఇసుక ట్రాలీపై మను షులు లేకపోవడం కూడా పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ఇది గమనించిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ డిఈ నాగేందర్ ప్రమాద స్థలాన్ని సందర్శించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వంతెనపై ప్రస్తుతం రాకపోకలు సాగుతున్నాయి. కానీ మళ్లీ ఎర్రవాగుకు వరద ఉధృతి పెరిగితే లో లెవెల్ వంతెన పూర్తిగా దెబ్బతినే అవకాశం కనిపిస్తోంది. జూలూరుపాడు పొలిమేర రోడ్డు అభివృద్ధి, వాగొడ్డు తండా ఎర్రవాగుపై నూతనంగా వంతెన నిర్మాణం అవసరాన్ని జిల్లా అధికారులు గుర్తించి, తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సీతారామ పాలేరు కెనాల్ పనులు పూర్తి చేయాలి

### పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 23(ప్రభాతవార్త)** 2026 ఖరీఫ్ సీజన్ నాటికి సారునీరు అందించే విధంగా ప్రణాళికతో సీతారామ పాలేరు కెనాల్ టన్నెల్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, దమ్మాయిగూడెం గ్రామాలలో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 16వ ప్యాకేజీ లోని పాలేరు లింకు కెనాల్ టన్నెల్ పనులను గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 2026 ఖరీఫ్ నాటికి గోదావరి, మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24 మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన టన్నెల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా పోచారం వద్ద పెండింగ్ ఉన్న భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల తహసీల్దారు విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చైతన్యం కలిగి ఉండాలి

### మత్తుతో జీవితాలు చిత్తు...

### కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**





డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ఈ నెల 15వ తారీకు నుండి వచ్చే నెల 15వ తారీకు వరకు ప్రతిరోజు చేపట్టే చైత్నన్య ప్రోగ్రాంలో భాగంగా జనాలకు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించడానికి ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ రెహమాన్ అన్నారు. గురువారం సుజాతనగర్ సెంటర్లో " చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం" అనే ప్రోగ్రాంలో భాగంగా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... డ్రగ్స్ అమ్మకం, రవాణా, కలిగి ఉండడం, సేవించడం, కొనడం చట్టరీత్యా నేరమని, ఆ2 విధంగా ఎవరైనా పట్టుబడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు సుజాతనగర్ ఎస్సై రమాదేవి, సిబ్బంది, అబ్దుల్ కలాం కాలేజ్, ధన్వంతర కాలేజ్ ,శ్రీ ఫార్మసి కాలేజ్, సుజాతనగర్ హైస్కూల్కు చెందిన స్టూడెంట్స్, అదే విధంగా సుజాతనగర్ మండలానికి చెందిన రాజకీయ నాయకులు మొత్తం దాదాపు 700 మంది పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి కళాశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

### -జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్.వెంకటేశ్వరరావు



దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెంను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్.వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమావేశమై కళాశాల విద్యార్థుల యొక్క హాజరును పరిశీలించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం 75పైగా హాజరు గల విద్యార్థులకు మాత్రమే పరీక్ష ఫీజు కట్టించుకునే అవకాశం ఉంటుందని, కాబట్టి ఇకనైనా రాబోయే మూడు నెలలు తప్పనిసరిగా హాజరు అయిట్లయితే మీకు పరీక్ష ఫీజు కట్టించుకునే అవకాశం ఉంటుందని, అదేవిధంగా అపార్ ఐడి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, అధ్యాపకులు కేటాయించిన పాఠశాలను సందర్శించి రాబోయే రోజుల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం, యూనిఫామ్ ప్రభుత్వం అందించే అవకాశం ఉందని తెలియజేసి త్వరలో జరగబోయే అడ్మిషన్లకు వారిని సన్నద్ధం చేయవలసిందిగా తెలియజేశారు. పరీక్ష ఫీజు త్వరలో వస్తుందని, కాబట్టి ప్రతి విద్యార్థి పరీక్షల్లో పాస్ అగుటకు కృషి చేయాలని, త్వరలో మరల కళాశాలను సందర్శిస్తానని, అప్పటికి ఇంకా మెరుగైనటువంటి హాజరును విద్యార్థులు నమోదు కావాలని తెలియజేశారు.. తనిఖీ లో భాగంగా కళాశాలలో మైనర్ రిపేర్లు జరుగు తీరును కూడా పరిశీలించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే పాయంకు సిపిఎం వినతి



**సారపాక, ప్రభాతవార్త:** ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావుకు సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు వినతి పత్రం సమర్పించారు. గురువారంబూర్గంపాడు మండలంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే ను కలిసి పట్టా పుస్తకం, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత రెండు నెలలు కిందట చెరువు సింగారం గ్రామానికి చెందిన తాటి కాసులమ్మ పట్టా భూమి లో పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు రెండు ఎకరాల్లో పత్తిని పీకారని, పీకిన ఫారెస్ట్ అధికారులు,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జరిగిన ఆస్తి నష్టం పై అంచనా వేసి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బాధితులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అరుదైన ఘటన

### -5 కేజీల బాల భీముడు జననం .. తల్లి,బిడ్డ క్షేమం





భద్రాచలం,టౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మధ్యాహ్నం అరుదైన ఘటన చోటు చేసుకుంది. మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు బాబు, అతని భార్య అయిన జోగునూరు రాణికు పురిటి నొప్పులు రావడంతో మణుగూరు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి గర్భిణీ స్త్రీ అయిన రాణికు షుగర్ లెవెల్స్ బాగా ఎక్కువగా ఉండడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని, వెనువెంటనే ఆపరేషన్ నిర్వహించి పండంటి మగ బిడ్డకు కాన్పు చేశారు. పుట్టిన మగ బిడ్డ బరువు చూడగా ఒక్కసారిగా హాస్పటల్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. పుట్టిన మగ బిడ్డ ఐదు కేజీలు ఉండి బాల భీముడులా ఉండటం కాన్పు చేసిన డాక్టర్, సిబ్బంది, మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తల్లి బిడ్డను పరీక్షి ంచిన వైద్యులు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, ఇలాంటి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగటం ఎంతో ఆనందంగా ఉందని, పేద ప్రజలందరూ ప్రభుత్వ సేవలు వినియోగించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేపించుకోవాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ తెలియజేశారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన హార్వెస్ట్ విద్యార్థిని

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 23, ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లో ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించిన అండర్ 17 రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ పోటీలలో హార్వెస్ట్ కళాశాల విద్యార్థినులు ఖమ్మం జిల్లా జట్టులో స్థానం సంపాదించి ఉత్తమ ప్రతిభను కనబరిచి ఖమ్మం జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం (కాంస్య పతకం) కైవసం చేసుకోవడంలో మా విద్యార్థులు కృషి చేశారని హార్వెస్ట్ విద్యాసంస్థ కరస్పాండెంట్ పి.రవిమారుత్ తెలిపారు. హార్వెస్ట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాలలో చదువుతున్న హాసిని , డి.సాయికృతినైనా లు రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం గెలుచు కోవడంగర్వకారణమన్నారు. అలాగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో అత్యధిక ప్రతిభ కనబరచి, తెలంగాణ రాష్ట్ర బాలికల వాలీబాల్‌జట్టులో స్థానం సాధించిన జె.హాసిని ప్రత్యేకంగా అభినందించారు. హాసిని త్వరలోఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని, విజేతగానిలిచి, రాష్ట్రానికి, జిల్లాకు, అలాగే కళాశాలకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు.అనంతరం ప్రిన్సిపల్ ఆర్.పార్వతీ రెడ్డి ప్రతిభ కనబరచిన విద్యార్థినిలను అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

### - పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపహాడ్, అక్టోబర్ 24, ప్రభావతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతనే గురువారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఎస్టీలకు సుమారు 600కు పైగా ఇందిరమ్మ ఇల్లు అందించనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 139 మంది అర్హులైన ఎస్టీలకు ఇందిరమ్మ పట్టాలు పంపిణీ చేయడం ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో లబ్ధి జరిగిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్య పడొద్దు అని దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మరోసారి పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన అనారోగ్యం పాలైన వారికి సీఎం సహాయ నిధి రెండు మూడు నెలల వ్యవధిలోనే మంజూరు చేస్తున్నామని ఈ ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మించుకుంటున్న మహిళలు ప్రభుత్వం పట్ల చూపే ప్రేమ ఆనందంగా ఉందని అన్నారు. రాబోయే మూడేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరుకే ఇస్తానని అన్నారు. గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలకు మెట్ట ప్రాంతాల్లో స్థలాలు మంజూరు చేసి తన కోటాలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. అనంతరం అర్హులైన ఎస్టీల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు సీఎం సహాయ నిధి ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల నాయకులు వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు అరెస్టుపై ఖమ్మంలో బిజెపి ఆందోళన

### - అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

### - బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

**ఖమ్మం అక్టోబర్ 23, ప్రభాతవార్త:**కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు బరితెగించి అక్రమంగా గోవుల రవాణా చేయడం మానుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. మెడ్చల్ జిల్లా ఘట్ కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీ కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఆ ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావును పోలీసులు అరెస్ట్ చేయడం బీజేపీ వర్గాలను ఆగ్రహానికి గురిచేసింది.ఈ నేపథ్యములో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.గోరక్షకుడిపై దాడినీ సహించేది లేదని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. గోవులను రక్షి ంచేదుకు కృషి చేస్తున్న సోను (ప్రశాంత్)పై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై దాడి. దీనిపై ప్రశ్నించిన రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు ని ప్రభుత్వం అరెస్ట్ చేయడం సరైనది కాదని అన్నారు.హిందూ భావాలను అవమానిస్తే ప్రజలు మౌనం వహించరు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రవి, వీరవెల్లి రాజేష్, బండారు నరేష్ మరియు నకిరికంటి వీరభద్రం, శ్రీరామనేని మనీ,మందా సరస్వతి, ఆఫీస్ సెక్రటరీ నక్క రవి, మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ, సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీకృష్ణ, ఐటీ కన్వీనర్ బోయినపల్లి సురేష్, జిల్లా కోశాధికారి కొంతం లక్ష్మీ ‌ నారాయణ, రేఖా సత్యనారాయణ,మండల అధ్యక్షులు గడీల నరేష్,వాకదాని రామకృష్ణ,గుత్తా వంశీ మరియు జాటోత్ మధు, మహేందర్ సింగ్, రుద్రగాని మాధవ్, కన్నెకంటి కృష్ణచారి, భూక్య వెంకట్, జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్‌ను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ రాంబాబు

ఇల్లందు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



మార్కెట్ చెక్పోస్ట్ ను ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలో ఉన్న చెక్ పోస్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ ప్రారంభం కావడంతో చెక్పోస్టు ఆధునికరణ పనులను చేపడుతున్నామన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి, మిర్చి, వడ్లు సీజన్ ప్రారంభం కానున్న సందర్భంగా చెక్ పోస్ట్ ను పరిశీలించామన్నారు. కావలసిన సౌకర్యాలు, సదుపాయాలు, ఆధునీకరణ గురించి పర్యవేక్షి ంచమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్, సిబ్బంది రంజిత్, మధు, సందీప్ తదితరులు